



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 346 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 18 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## ఎర్రకోట నుంచి మోడీ మాట !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గతానికి భిన్నమైన పరిణామాలు ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్నాయి. ఎవరు అవునన్నా కాదన్నా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కొన్ని విషయాల్లో ప్రదర్శిస్తున్న తీరు ప్రజల్లోఆయన ఇమేజ్ ను అంతకంతకూ పెంచేలా చేస్తోంది. కొంతమంది మేధావులు మిగతా 2లో..

## భారత్‌లో కుట్రకు డ్రాగన్ తెర ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్‌లో ఎవరూ ఊహించని విధంగా షేక్ హసీనా ప్రభుత్వం కుప్ప కూలింది. ఆమె మాజీ అవుతారని కనీసం ఆమెకు కూడా తెలియదు. అంత ఘోరంగా దేశం విడిచి పారిపోయి మిగతా 2లో..

## సిద్ధరామయ్య మెడకు ముడా



**బెంగళూరు :** కర్ణాటక రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చిక్కుల్లో చిక్కుకున్నారు. న్యాయపరమైన విచారణను ఎదుర్కొనాల్సిన పరిస్థితిలో పడ్డారు. మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో చోటు చేసుకున్నట్లుగా భావిస్తోన్న మిగతా 2లో..

### జగనన్న ఇండ్ల నిర్మాణాల్లో

## అక్రమాలు

### రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, విశ్వంవాయిస్ న్యూస్**

అనంతపురం జిల్లా రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అవినీతికి, అక్రమాలకు పాల్పడ్డారని, ఆయనపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, ఆయన ఈ కేసు నుండి ఏమాత్రం తప్పించుకోలేరని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పరిటాల సునీత వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సుమారు రూ. 200 కోట్లకు పైగా అక్రమాలకు మిగతా 2లో..



# ఏపీకి కేంద్రం కొత్త వరం

- ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీతో
- టెర్మినల్ భవనాల ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చ
- ఏపీలో 14 ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం : మంత్రి రామ్మోహన్ నాయుడు

*ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కార్యాలయానికి వెళ్లిన చంద్రబాబు సుదీర్ఘంగా మంత్రితో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఏపీలో విమానాశ్రయాల విస్తరణ గురించి చంద్రబాబు చర్చించారు. కేంద్రం ప్రతిపాదనలను మంత్రి వివరించారు. ఈ సమావేశంలో చర్చించిన తరువాత కేంద్ర మంత్రి ఏపీకి సంబంధించి కీలక ప్రకటన చేసారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఏడు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. విశాఖపట్టణం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడప విమానాశ్రయాల్లో రాకపోకలు సాగుతున్నాయని వివరించారు. టెర్మినల్ భవనాల విషయంలో అవసరాల మేర ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై చర్చించామని చెప్పారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటు గురించి చర్చ జరిగిందని... రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయిస్తే విమానయాన శాఖ తరపు నుంచి వెంటనే చర్యలు చేపడతామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. దశల వారీగా కుప్పం, దగదర్తి (నెల్లూరు), నాగార్జున సాగర్, తునిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. తాడేపల్లిగూడెంలో ఉన్న ఎయిర్ స్ట్రిప్ డెవలప్ చేసే అంశం గురించి ఆలోచన చేస్తామని వివరించారు. సీఎం చంద్రబాబు నుంచి వచ్చిన ప్రతిపాదనలకు తమ శాఖ నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందన్నారు. పుట్టపర్తిలో ఉన్న ప్రైవేటు విమానాశ్రయాన్ని పబ్లిక్ మిగతా 2లో..

### పిఠాపురం కాదు..

## మెగా పురం



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో పవన్ కి సొంత నియోజకవర్గం ఈదీ అంటే అది ఒక బిగ్ క్వశ్చన్. దాని మీద జనసేన అధినేత హోదాలో పవన్ సభలలో ఒక మాట అంటూ ఉండేవారు. తాను అందరి వాడిని అని అనుకున్నానని చెప్పేవారు. తనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఉండాలన్న ఆలోచన కూడా లేదు అని ఆయన మధనపడేవాడు. అయితే ఇపుడు పవన్ కేరాఫ్ పిఠాపురం అని చెప్పుకోవాలి. ఆయనకంటూ ఒక సొంత నియోజకవర్గం ఏర్పడింది. అది కూడా పవన్ అంటే ఎంతో ఇష్టం తో కూడిన అభిమాన జనం నీరాజనం పడుతోంది. పవన్ మిగతా 2లో..

**కోల్‌కత్తాలో డాక్టర్ మౌనిత ఘటనపై రాజమహేంద్రవరంలో భారీ నిరసన ర్యాలీ** 4

## కేసీఆర్‌కి తీవ్ర అస్వస్థత..!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** కేసీఆర్ తీవ్ర అస్వస్థతకి గురయ్యారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్, గత 12 రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారని సమాచారం. కేసీఆర్ ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గంలోని ఫామ్‌హౌస్‌లోనే వున్నారు. యశోద హాస్పిటల్ బృందం ఫామ్‌హౌస్‌లో వారం రోజులుగా ఎమర్జెన్సీ యూనిట్ నెలకొల్పి కేసీఆర్ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కేసీఆర్‌కి అత్యాధునిక వైద్య చికిత్స మిగతా 2లో..

### అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను

## నిలదీయండి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని కోరారు. ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే తప్పకుండా వారికి మాట్లాడే అవకాశం ఇస్తానని చెప్పారు. ఇక జగన్ ప్రతిపక్ష హోదాపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరించడం మిగతా 2లో..

### జూనియర్ డాక్టర్ అత్యాచారంపై

## షర్మిల బేషరతు మద్దతు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కోల్‌కతలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన దుమారం రేపుతోంది. రోజురోజుకూ దీని తీవ్రత పెరుగుతోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ దారుణానికి వ్యతిరేకంగా డాక్టర్లు, మెడికోలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు మరో మలుపు తిరిగాయి. ఈ నెల 9వ తేదీన ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ సెమినార్ హాలులో జూనియర్ డాక్టర్ ఒకరు మృతదేహమై కనిపించిన విషయం తెలిసిందే. శరీరంపై దుస్తులు లేని స్థితిలో ముఖం, చేతులపై తీవ్ర గాయాలతో మృతదేహం లభ్యమైంది. హత్య చేయడానికి ముందు ఆమె గ్యాంగ్‌రేప్‌కు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ అత్యాచారం, హత్యోదంతానికి నిరసనగా మెడికోలు, జూనియర్ డాక్టర్లు దేశవ్యాప్తంగా నిరసన మిగతా 2లో..

### హిందుపురంలో

## తెలుగుదేశం జోరు



### మునిసిపాలిటీ వైసీపీ చేజారు!

**హిందుపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** అధికారం కోల్పోయిన తరువాత ఎక్కడికక్కడ వైసీపీ ఉనికి మాత్రంగా మిగులుతోంది. పార్టీ ఓటమి తరువాత ఒక్కరొక్కరుగా పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఇంకొంత మంది జగన్ కు ఓ దండం, ఆయన పార్టీకి ఇంకో దండం అని చెప్పి రాజకీయాలకే దూరం అయ్యారు. అలాగే ఇప్పటికే ఒంగోలు కార్పొరేషన్ ను కోల్పోయిన వైసీపీ రాష్ట్రంలోని మిగిలిన కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, పంచాయతీలలో కూడా గట్టి ఎదురు దెబ్బ తినడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే కుప్పంలో బలం కోల్పోయిన జగన్ పార్టీ, మాచర్లలో కూడా మటాష్ అయిపోయింది. తాజాగా హిందుపురంలోనూ పట్టు కోల్పోయింది. బాలకృష్ణ సొంత నియోజకవర్గం అయిన హిందూపురంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీకి మిగతా 2లో..

### జూనియర్ డాక్టర్ అత్యాచారంతో అప్రమత్తమైన

## ఏపీ ప్రభుత్వం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కోల్‌కతలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటన దుమారం రేపుతోంది. రోజురోజుకూ దీని తీవ్రత పెరుగుతోంది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ దారుణానికి వ్యతిరేకంగా డాక్టర్లు, మెడికోలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు మరో మలుపు తిరిగాయి. ఈ నెల 9వ తేదీన మిగతా 2లో..

### కాంగ్రెస్‌తో దోస్తీ

## కవచం అవుతుందా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ అధికారంలో ఉండగా ప్రజాపీడన పాలన సాగించారు. అందుకు ఫలితంగా అధికారం కోల్పోయారు. కనీసం విపక్ష హోదా కూడా దక్కకపోయినా వైసీపీ విధానాలు మాత్రం మారలేదు. జగన్ అదే ప్రజా పీడన పంథాతో అధికారం లేకపోయినా రాష్ట్రా అభివృద్ధిని అడ్డుకోవడానికి తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టవద్దంటూ ప్రముఖ పారిశ్రామిక సంస్థలను ట్యాగ్ చేస్తూ వైసీపీ సోషల్ మీడియా నెగటివ్ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. ఇక మరో వైపు తన మెడపై వేళాడుతున్న కేసుల నుంచి బయటపడేందుకు జగన్ వ్యూహాలు పన్నుతున్నారు. ముందు చూపుతో జాతీయ స్థాయిలో పావులు కదుపుతున్నారు. ఆయన ఇండియా కూటమి మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ఎర్రకోట నుంచి మోడీ మాట !

కొన్ని వర్గాలకు చెందిన వారు మోడీని.. ఆయన తీరును తప్పుపడుతున్నా.. సింహభాగం ప్రజలు మాత్రం మోడీ నాయకత్వ అవసరాన్ని నొక్కి చెబుతున్న పరిస్థితి. ఈ కారణంగానే ముచ్చటగా మూడోసారి కేంద్రంలోని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగారు. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న పరిణామాల గురించి ఎలాంటి ప్రకటన చేయని మోడీ.. అందుకు భిన్నంగా పంద్రాగస్టున జాతిని ఉద్దేశించి ఎర్రకోట నుంచి ప్రసంగించిన సమయంలో బంగ్లాదేశ్ అంశాన్ని.. ఆ దేశంలో మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులు పెరటంపై ఆందోళన వ్యక్తం చేయటం తెలిసిందే. బంగ్లాదేశ్ లో మైనార్టీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని.. బంగ్లాదేశ్ శ్రేయస్సును నిరంతరం ఆశించే భారత్ అక్కడి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బంగ్లాలో మైనార్టీలు.. హిందువులు సురక్షితంగా ఉండాలని కోరుకుంటుందని పేర్కొన్నారు. మతం ఏదైనా కావొచ్చు.. మనుషులంతా ఒక్కటేనని.. హక్కులు అందరికీ సమానమేనని.. ప్రజలంతా సమయమనం పాటించాలని పిలుపునివ్వటం తెలిసిందే. ఎర్రకోట నుంచి మోడీ నోటి వచ్చిన మాటల ఎఫెక్టు గంటల వ్యవధిలోనే చోటుచేసుకోవటం గమనార్హం. గురువారం ఉదయం ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించిన దానికి ఫలితంగా శుక్రవారంఉదయానికి బంగ్లాదేశ్ ప్రభుత్వ చీఫ్ అడ్వాజయిర్ గా ప్రమాణ స్వీకారం చేసిన 84 ఏళ్ల నోబెల్ గ్రహీత యూనస్ తనకు ఫోన్ చేసిన విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీసోషల్ మీడియా అకౌంట్ ద్వారా వెల్లడించటం గమనార్హం. బంగ్లా తాత్కాలిక సారథి పదవిని చేపట్టిన తర్వాత యూనస్ ప్రధానమంత్రి మోడీకి ఫోన్ చేసింది లేదు. అందుకు భిన్నంగా శుక్రవారం ఆయన ఫోన్ చేయటంతో పాటు.. తమ దేశంలోని హిందువులకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చినట్లుగాపేర్కొనటం గమనార్హం. బంగ్లాదేశ్ లో నెలకొన్న పరిస్థితులపై తామిద్దరం మాట్లాడుకున్నామని.. బంగ్లాదేశ్ లోని హిందువులు.. మైనార్టీలకు భద్రత కల్పిస్తామని తనకు హామీ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. బంగ్లాదేశ్ లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తర్వాత చోటు చేసుకున్న పరిణామాల వేళ.. ఉభయ దేశాలకు చెందిన అధినేతలు ఫోన్ లో మాట్లాడుకోవటం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో.. మోడీ నోటి నుంచి వచ్చే మాట ఎంత పవర్ ఫుల్ గా ఉంటుందన్న విషయం తాజా పరిణామంతో మరోసారి స్పష్టమైందన్న మాట వినిపిస్తోంది.

## భారత్‌లో కుట్రకు డ్రాగన్ తెర ?

భారత్ కి శరణార్థిగా వస్తాను అని కలలో కూడా ఆమె ఊహించలేదు. కానీ అలా జరిగిపోయింది. దాని వెనక చైనా హస్తం ఉందని ప్రచారం సాగింది. అలాగే అమెరికా హ్యాండ్ కూడా ఉందని ఆరోపణలు వినిపించాయి. ఒక రిజర్వేషన్ అంశం పటిష్టమైన షేక్ హసీనా ప్రభుత్వాన్ని షేక్ చేసి పారేసింది. ఇక భారత్ లో కూడా అలాంటి కుట్ర జరుగుతుందా అన్న చర్చ సాగుతోంది. భారత్ లో 2014 నుంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే 2014లో 283 సీట్లు, 2019లో 303 సీట్లు దక్కించుకుని బలంగా ఉన్న మోడీ ప్రభుత్వం 2024లో మాత్రం 240 కే పరిమితం అయింది. ఇక వైపు జేడీయూ మరో వైపు టీడీపీ మద్దతుతోనే ఈ ప్రభుత్వం నిలబడింది. అయితే మోడీ ప్రభుత్వం కూల్చే కుట్రకు సార్వత్రిక ఎన్నికలకు ముందే భారీ స్కెచ్ గీసింది డ్రాగన్ అని రష్యా నుంచి వెలువడుతున్న స్పుత్నిక్ సంస్థ విడుదల చేసిన ఒక సంచలన పోస్టు వివరాలను వెల్లడించింది. ఇపుడు ఆ పోస్ట్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలోనే వైరల్ అవుతోంది. మోడీ సర్కార్ ని కూలగొట్టాలని డ్రాగన్ చూస్తోంది అని అంటున్నారు. అమెరికా బాటలో చైనా నడుస్తోందని అంటున్నారు. ప్రపంచాన్ని తన గుప్పిట పెట్టుకోవడానికి అమెరికా ప్రపంచ దేశాలను తన సామంతులుగా మార్చుకోవడం, అలా కుదరని చోట ఆయా ప్రభుత్వాలను కూల్చడం చేస్తూ వస్తోంది. ఇపుడు ఆసియాలో పెత్తనం కోసం ఆరాటపడుతున్న డ్రాగన్ కూడా తనకు పోటీగా అత్యంత ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్ ని కుట్ర ద్వారా దెబ్బ తీయాలని చూస్తోంది అని అంటున్నారు. గత ఐదారేళ్లుగా సరిహద్దులల్లో చైనా భారత్ ని ఎంత ఇబ్బంది పెట్టాలో అన్నీ పెడుతోంది. భారత్ భూభాగాలను ఆక్రమించుకోవాలని చూస్తోంది. ఇదే క్రమంలో మోడీని గద్దె దించడానికి కూడా కుట్ర పన్నింది అని ఆ పోస్ట్ వెల్లడిస్తోంది. గతంలో జరిగిన అనేక ఉద్యమాలు మోడీని ఇంటికి పంపడానికి కొన్ని శక్తులు ప్రేరేపిస్తే వాటి వెనక హస్తం వ్యూహం మాత్రం చైనాదే అని అంటున్నారు. మరో ఇక ఎన్నికల తరువాత మోడీ ప్రభుత్వం ఏర్పాటు కాకుండా కూడా చూసిన దాఖలాలూ ఉన్నాయని అంటున్నారు. ఈ రోజుకీ మోడీ ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉంది. మరి రష్యా పోస్ట్ కనుక నిజం అయితే భారత్ లోని ప్రభుత్వానికి ప్రమాదం పొంచి ఉందనే అనుకోవాలి. తొందరలో జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు ఉన్నాయి. అలాగే దేశంలో హర్యానా మహారాష్ట్ర సహా అనేక రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్నాయి. మరి ఈ ఎన్నికలు సజావుగా సాగుతాయా లేక ఘర్షణాత్మకం అవుతాయా అంటే దేశంలో అశాంతిని రేపుతూ గొడవలు సృష్టించేందుకు డ్రాగన్ కుట్ర చేస్తోంది అన్నదే ఆ పోస్ట్ కథనం కాబట్టి భారత్ ఈ విషయంలో కౌంటర్ స్ట్రాటజీ ఏమి చేస్తుంది అన్నది చూడాలని అంటున్నారు. బంగ్లాలో షేక్ హసీనా ప్రభుత్వం భారత్ కి సన్నిహితమైన ప్రభుత్వం. ఆ విధంగా భారత్ ని పరోక్ష దెబ్బ తీయడంలో విజయం సాధించిన శక్తులే ఇపుడు దేశంలో కూడా అలజడులు రేపినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు.

## సిద్ధరామయ్య మెడకు ముడా

భారీ కుంభకోణం దీనికి ప్రధాన కారణమైంది. ఈ కుంభకోణంలో సిద్ధరామయ్యను విచారించడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్.. గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం రాజకీయంగా తీవ్ర కలకలం రేపినట్టయింది. కొద్దిరోజులుగా ముడా కుంభకోణం.. కర్ణాటకలో రోజూ వార్తల్లో ఉంటూ వస్తోంది. ఇందులో సిద్ధరామయ్య ప్రమేయం ఉందని, ఆయనకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతూ వస్తోన్నాయి. ఈ అంశంపై గతంలో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ- జనతాదళ్ (సెక్యులర్) నాయకులు పలుమార్లు ఆందోళనలు సైతం చేపట్టారు. ఈ వ్యవహారంలో సిద్ధరామయ్యను విచారించాల్సిన అవసరం ఉందనే డిమాండ్ వినిపించింది. దీనికి అనుగుణంగా- టీజే అబ్రహం, ప్రదీప్, స్నేహమయి కృష్ణ.. రాజ్‌భవన్‌ను ఆశ్రయించారు. సిద్ధరామయ్యను విచారించడానికి అనుమతులు ఇవ్వాలంటూ దరఖాస్తును దాఖలు చేసుకున్నారు. ముడా స్కాంకు సంబంధించిన్న కొన్ని కీలక డాక్యుమెంట్లను వాటికి జత చేశారు. దీనిపై జులై 26వ తేదీన గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్.. సిద్ధరామయ్యకు షోకాజ్ నోటీసును జారీ చేశారు. దీనికి వారం రోజుల్లోగా సంతృప్తికరమైన వివరణలు, సమాధానాలను ఇవ్వాలంటటూ ఆదేశించారు. దీన్ని తప్పు పట్టింది కర్ణాటక ప్రభుత్వం. దీనికి స్పందించాల్సిన అవసరం లేదంటూ ఆగస్టు 1వ తేదీన ఓ ప్రకటన విడుదల చేసింది. ఇప్పుడు తాజాగా- సిద్ధరామయ్యపై విచారణకు గవర్నర్ ఆదేశించడం దుమారం రేపుతోంది. ఈ నేపథ్యంలో- అత్యవసర మంత్రివర్గ సమావేశానికి పిలుపునిచ్చారు సిద్ధరామయ్య. ఈ సాయంత్రం విధానసౌధ సచివాలయంలో ఈ భేటీ ఏర్పాటు కానుంది. అందుబాటులో ఉన్న మంత్రులు ఈ భేటీకి హాజరు కానున్నారు. గవర్నర్ తాజాగా ఇచ్చిన అనుమతులను న్యాయస్థానాల్లో ఎలా పోరాడాలనే విషయంపై ఇందులో చర్చిస్తారని తెలుస్తోంది. న్యాయ విచారణను తప్పనిసరిగా ఎదుర్కొనాల్సిన పరిస్థితే ఎదురైతే సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయొచ్చనే ప్రచారం జరుగుతోంది. అది వాస్తవరూపం దాల్చితే ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. ముఖ్యమంత్రి పగ్గాలను అందుకుంటారనే వాదనలు లేకపోలేదు.

## జగనన్న ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలు

పాల్పడ్డారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. రాక్రీట్ సంస్థ పేరుతో సుమారు 50 వేల ఇండ్లు నిర్మించాలని, జగనన్న ఇండ్ల నిర్మాణం పేరుతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇసుక, ఇనుము, సిమెంటు దోచేశారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. అనంతపురం జిల్లాలోనే కాకుండా విశాఖపట్నం, విజయనగరం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, కడప జిల్లా, పల్నాడు జిల్లాలలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సుమారు రూ. 200 కోట్లు పైగా దోచుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. జగనన్న కాలనీలు, ఇండ్ల నిర్మాణం పేరుతో ఇండ్లు నిర్మించకుండానే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బిల్లులు చేయించుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. ఇండ్ల బేస్మెంట్ నిర్మాణం కోసం రూ. 60,000 లో చెల్లించాల్సి ఉందని పరిటాల సునీత గుర్తు చేశారు. అయితే రాక్రీట్ సంస్థ ఇండ్లు నిర్మించకుండానే కేవలం బేస్మెంట్ నిర్మించుకుని బిల్లులు తీసుకుందని, ఈ స్కామ్ లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హస్తం ఉందని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. ఇప్పటికే వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యవహారంపై సీఎం చంద్రబాబు నాయుడు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పార్థసారథికి ఫిర్యాదు చేశామని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అక్రమాలపై గతంలోనే హౌసింగ్ అధికారులు నివేదిక సిద్ధం చేసి అప్పగి జగన్ ప్రభుత్వానికి ఇచ్చారని టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత మీడియాకు చెప్పారు. అయితే జగన్ ప్రభుత్వంలో పలుకుబడి ఉపయోగించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆ విషయం బయటకు రాకుండా అడ్డుకున్నారని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. సుమారు రూ. 200 కోట్ల పైగా దోచుకున్న తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై విజిలెన్స్ విచారణ జరిపించాలని, వైసీపీ మాజీ ఎమ్మెల్యే అక్రమాలు బయటకు తియ్యాలని చంద్రబాబు ప్రభుత్వానికి మనవి చేశామని రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత మీడియాకు చెప్పారు. అనంతపురం జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే రూ. 200 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు రావడం ఆ జిల్లాలో హాట్ టాపిక్ అయ్యింది.

## కొత్త వరం

విమానాశ్రయంగా మార్చే అంశం గురించి చర్చించామని చెప్పారు. విమానాశ్రయాల కనెక్టివిటీ పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వంలో ఉడాన్ పథకం ఉందని చెప్పుకొచ్చారు. విమాన సర్వీసులు ఉడాన్ పథకం ఉపయోగించుకుని రాష్ట్రంలో విమానాశ్రయాల కనెక్టివిటీని మరింత పెంచాలని చూస్తున్నామన్నారు. ప్రతి జిల్లాకు ఒక హెలిపోర్టు ఏర్పాటు చేసి పర్యాటకం, మెడికల్ ఎమర్జెన్సీ సందర్భాల్లో ఆ సేవలు వినియోగించుకునేలా ప్రతి పాదనలు ఉన్నాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. విజయవాడ విమానాశ్ర యాని కి ముంబై నుంచి రెండు, ఢిల్లీ నుంచి ఒకటి, బెంగళూరు నుంచి ఒకటి, విశాఖ పట్నం నుంచి ఒక సర్వీసులను త్వరలో ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## మెగా పురం

కూడా తన మంత్రిత్వ శాఖలలో ఏ కొత్త నిర్ణయం తీసుకునన ప్రయోగాత్మకంగా పిఠాపురం నుంచే ప్రారంభించాలని ఆదేశిస్తున్నారు. ఇక పవన్ పిఠాపురంలో సొంత ఇల్లు నిర్మించుకుంటున్నారు. పవన్ సోదరుడు నాగబాబు తమ్ముడు నియోజకవర్గ బాధ్యతలను చూస్తున్నారు. పవన్ అందుబాటులో ఉన్నా లేకున్నా నాగబాబు మాత్రం జనసైనికులకు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. జనసేనకు లభించిన ఏకైక ఎమ్మెల్సీ సీటుని గెలిచిన హరిప్రసాద్ కూడా పిఠాపురాన్ని దత్తత తీసుకుంటాను అని చెప్పారు. ఇక జనసేన నాయకులు పలువురు పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకోవడానికి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక బ్రహ్మాండమైన వార్త ఒకటి బయటకు వచ్చింది. అదేంటి అంటే ట్రిపుల్ ఆర్ తో గ్లోబల్ స్టార్ గా మారిన రామ్ చరణ్ పిఠాపురానికి గట్టి మేలు తలపెడుతున్నారు. అపోలో ఆసుపత్రిని అక్కడ భారీ ఎత్తున నిర్మించాలని చూస్తున్నారు. దీని కోసం అవసరమైన భూమిని తీసుకోవాలని అనుకుంటున్నారు. అత్యాధునిక సదుపాయాలతో ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగితే ఒక్క పిఠాపురానికే కాదు చుట్టు పక్కన ప్రాంతాలకు వైద్య పరంగా ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. రామ్ చరణ్ సతీమణి ఉపాసన అపోలో యాజమాన్యానికి చెందిన వ్యక్తి కావడంతో పిఠాపురాన్ని వారు ఎంచుకుని తొందర్లోనే తమ ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక మెగా హీరోలు పెద్ద ఎత్తున ఉన్నారు. వారంతా కూడా తమకు తోచిన తీరున పిఠాపురంలోని గ్రామాలను దత్తత తీసుకుని డెవలప్ చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే పవన్ పుణ్యమాని పిఠాపురంలోని భూములకు ధరలు పెరిగాయి. చాలా మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పవన్ కోసమే అక్కడ భూములు కొనుగోలు చేస్తూ తమ ప్రాజెక్టులు పెట్టాలని అనుకుంటున్నారు. వీటితో పాటు మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. అదేంటి అంటే మెగాస్టార్ చిరంజీవి కొత్త మూవీ విశ్వంభర ప్రీ రిలీజ్ ఫంక్షన్ పిఠాపురంలో నిర్వహిస్తారు అని అంటున్నారు. మొత్తానికి ఏపీలో 175 అసెంబ్లీ సీట్లు ఉంటే పిఠాపురాన్ని వాటిలో ఒకటి కాకుండా వేరే లెవెల్ కి తీసుకుని వెళ్తాను అని పవన్ ఎన్నికల్లో చెప్పినట్లుగా చేస్తున్నారు అని అంటున్నారు. పిఠాపురం కాదు అది మెగా పురం పవన్ కి అది ఇక మీదట శాశ్వత నియోజకవర్గం అని అంటున్నారు. పవన్ తన రాజకీయ జీవితంలో కొనసాగినన్నాళ్ళూ పిఠాపురం నుంచే పోటీ చేస్తారు అని కూడా అంటున్నారు. సో పిఠాపురం రూపు రేఖలు మారుతున్నాయన్న మాట.

## కేసీఆర్‌కి తీవ్ర అస్వస్థత..!

అందించడానికి వీలుగా ఉండే పరికరాలు నాలుగు రోజుల క్రితం ప్రత్యేక అంబులెన్స్.లో ఫాంహౌస్‌కి తీసుకువచ్చారు. తనని ఆస్పత్రిలో చేర్చితే పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకుంటుందని, ఎమ్మెల్యేలు కూడా చేజారిపోతారని కుటుంబ సభ్యులను కేసీఆర్ వారించినట్లు సమాచారం. అసెంబ్లీ ఎలక్షన్లలో ఓడిపోవడం, తుంటి ఎముక విరగడం, లోకసభలో సున్నా స్థానాలు రావడం, ఐదు నెలలుగా కూతురు కవిత తీహార్ జైల్లో ఉండడం, కుటుంబ సభ్యుల కలహాలు వంటి వరుస ఘటనలతో కేసీఆర్ తీవ్ర మనోవేదన చెందారని తెలుస్తోంది. పార్టీని నడిపించే శక్తి లేని కేటీఆర్, తప్పించుకొని తిరిగే మనస్తత్వం ఉన్న హరీష్ రావు... దాంతో పార్టీనీ నడిపించే నాయకుడు లేక బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలో వున్నాయి. కేసీఆర్ అస్వస్థత విషయం ముఖ్యంగా ఎమ్మెల్యేలకి విషయం తెలియకూడదని, తెలిస్తే వాళ్ళు పార్టీ మారిపోయే ప్రమాదం వుందని ఎమ్మెల్యేలని విదేశీ పర్యటనకి తీసుకువెళ్లారని సమాచారం. కేసీఆర్ తీవ్ర అస్వస్థత విషయం తెలిసిన కొందరు నాయకులు , హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## తెలుగుదేశం జోరు

చెందిన హిందూపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇంద్రజతో పాటు ఎనిమిది మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. బాలకృష్ణ సమక్షంలో వీరంతా తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 30 మంది వైసీపీ, ఆరుగురు టీడీపీ, బీజేపీ, ఎంఐఎం తరపున ఒక్కొక్కరు గెలుపొందారు. వీరిలో అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే ఇద్దరు వైసీపీ, ఒక ఎంఐఎం కౌన్సిలర్లు తెలుగుదేశం గూటికి చేరారు. ఇప్పుడు మరో 9 మంది చేరడంతో హిందూపురం మునిసిపాలిటీలో తెలుగుదేశం బలం 19కి చేరింది. మరో కౌన్సిలర్ కూడా వైసీపీ గోడ దూకేస్తే హిందుపురం మునిసిపాలిటీ తెలుగుశం వశం అవుతుంది. అలా గోడ దూకి తెలుగుదేశం గూటికి చేరడానికి ఇంకా పలువురు కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నారు. బాలకృష్ణ పచ్చ జెండా ఊపిన మరు క్షణం వారంతా తెలుగుదేశంలో చేరడం ఖాయమని పరిశీలకులు అంటున్నారు. ఇక ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూసినా ఎంపీ, ఎమ్మెల్యేల ఓట్లు కూడా కలుపుకుంటే హిందుపురంలో తెలుగుదేశం పార్టీ బలం ఇప్పటికే 21కి చేరింది. దీంతో హిందుపురం మునిసిపాలిటీలో తెలుగుదేశం జెండా ఎగరడం లాంఛనమే అని చెప్పొచ్చు.

## నిలదీయండి

జరుగుతుందని ఈ సందర్భంగా స్పీకర్ తెలియజేశారు. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై వారికి అవగాహన కల్పిస్తామని అన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అయ్యన్నపాత్రుడు తెలిపారు. సభా సంప్రదాయాలను పాటించి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సభ్యులు మాట్లాడాలన్నారు.అసెంబ్లీలో ప్రతి అంశంపై చర్చ జరగాలని..అప్పుడే ప్రజలకు అవగాహన వస్తుందని పేర్కొన్నారు. ఏ పార్టీకైనా నేను చెప్పదలుచుకున్న విషయం ఒక్కటే. అసెంబ్లీలో సభా సంప్రదాయాలను పాటించి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలి అని అయ్యన్న పాత్రుడు కోరారు.

## ఏపీ ప్రభుత్వం

ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ సెమినార్ హాలులో జూనియర్ డాక్టర్ ఒకరు మృతదేహమై కనిపించిన విషయం తెలిసిందే. శరీరంపై దుస్తులు లేని స్థితిలో ముఖం, చేతులపై తీవ్ర గాయాలతో మృతదేహం లభ్యమైంది. హత్య చేయడానికి ముందు ఆమె గ్యాంగ్‌రేప్‌కు పాల్పడి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ అత్యాచారం, హత్యోదంతానికి నిరసనగా మెడికోలు, జూనియర్ డాక్టర్లు దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేన్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 24 గంటల పాటు నిరసన ప్రదర్శనలను నిర్వహిస్తోన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రుల్లో వైద్య సేవలు స్తంభించిపోయాయి. ఔట్ పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ఈ దారుణ ఘటన అనంతరం ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకోకుండా ఉండటానికి తక్షణ చర్యలపై దృష్టి సారించింది. వైద్య ఆరోగ్యం- హోం మంత్రిత్వ శాఖ సమన్వయంతో వ్యవహరించేలా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలుస్తోంది. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్.. హోం మంత్రి వంగలపూడి అనితతో మాట్లాడారు. డాక్టర్లకు భద్రత కల్పించేలా, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ఆసుపత్రుల వద్ద పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేయాలని, నిరంతరం పోలీసు భద్రతను కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రుల్లో సురక్షిత వాతావరణం ఉందనే భావం ప్రజల్లో కల్పించాలని కోరారు. ఈ విషయంలో హోం, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు కలిసి పని చేస్తాయని చెప్పారు. అలాంటి వాతావరణాన్ని డిమాండ్ చేసే హక్కు డాక్టర్లకు ఉందని అన్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల్లో అన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సత్యకుమార్ చెప్పారు. దీనికి వంగలపూడి అనిత సానుకూలంగా స్పందించారు.

## రైతులకు ఏపీ ప్రభుత్వం 90 శాతం రాయితీ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా సమానంగా చూస్తున్న చంద్రబాబు ప్రభుత్వం అందుకు తగ్గట్లుగానే తన పనితీరు ఉండేలా చూసుకుంటోంది. ఇప్పటికే రాష్ట్రంలో సూక్ష్మ సేద్యం కింద వ్యవసాయం చేసే రైతులకు రాయితీని ప్రకటించిన ప్రభుత్వం తాజాగా వారికి అవసరమైన పనిముట్లు, విత్తనాలను రాయితీపై అందిస్తోంది. తుంపర సేద్యంతోపాటు బిందు సేద్యం చేసే రైతులకు అవసరమైన పరికరాలను వెంటనే అందజేయాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల క్రితమే కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. **70 నుంచి 90 శాతం రాయితీ :** తాజాగా ఆయా కంపెనీలన్నీ పరికరాలను అందుబాటులోకి తేవడంతో వీటిని అన్నదాతలకు అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులకు 70 నుంచి 90 శాతం వరకు రాయితీ అందుతోంది. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెలాఖరు వరకు సమయం ఇచ్చారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని ఏపీఎంఐపీ ప్రాజెక్టు అధికారులకు ప్రత్యేక ప్రణాళికలను ప్రభుత్వం పంపించింది. గుంటూరు లోని ఉద్యానశాఖ ప్రధాన కార్యాలయ సంచాలకుల నుంచి ఈ సమాచారం అందింది. 15వేల హెక్టార్లలో రూ.135 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేస్తుండగా, అందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.74 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.49 కోట్లు, అన్నదాతల వాటా రూ.14 కోట్ల వరకు ఉంది. ఐదు ఎకరాల్లోపు రైతులకు 90 శాతం రాయితీ అందుతుండగా, ఐదెకరాల నుంచి 10 ఎకరాల్లోపు అన్నదాతలకు 70 శాతం రాయితీపై పరికరాలను అందజేస్తారు. వీటితోపాటు స్ప్రింక్లర్లపై 55% రాయితీ (ఐదెకరాల్లోపు), 45% (5 నుంచి 12 ఎకరాల్లోపు) రాయితీ అందజేస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఏపీఎంఐపీ కార్యాలయానికి చెందిన 63036 13097, 08518 279724 నెంబర్లలో సంప్రదించాలని అధికారులు కోరారు. రైతులకు ఏమైనా సందేహాలుంటే సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లోని అధికారులను, సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈనెలాఖరుకల్లా పథకానికి దరఖాస్తు చేసుకునే గడువు ముగుస్తోందని, రైతులు వెంటనే వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## షర్మిల బేషరతు మద్దతు

ప్రదర్శనలు చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేన్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 24 గంటల పాటు నిరసన ప్రదర్శనలను నిర్వహిస్తోన్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రుల్లో వైద్య సేవలు స్తంభించిపోయాయి. ఔట్ పేషెంట్ విభాగాలు మూతపడ్డాయి. ఈ దారుణ ఘటనపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల స్పందించారు. మానవాళిపై జరిగిన దాడిగా అభివర్ణించారు. మానవత్వానికి మాయని మచ్చగా పేర్కొన్నారు. వైద్య సిబ్బంది అంటే దేవదూతలతో సమానమని, అలాంటి వారిని భక్షించే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక మహిళగా ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని వైఎస్ షర్మిల అన్నారు. హత్రాస్ ఉదంతం, కుల్దీప్ సింగ్ సెంగార్, ఆశారాం బాపూ, డేరా బాబా సాగించిన నేరాలను గుర్తు చేశారు. వారికి ప్రభుత్వాల రక్షణ కూడా అందిందని ఆరోపించారు. ఈ అత్యాచారాలు, హత్యల నుంచి మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు దోషులకు రక్షణ కవచంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కోల్‌కతాలో మెడికోపై జరిగిన దారుణమైన అత్యాచారం మరియు హత్య, మానవాళిపై ఒక తీవ్రమైన దాడి. ఒక మాయని మచ్చ. ఇది అత్యంత పాశవిక చర్య. అన్నివిధాలుగా, ఖండించదగినది. రోజులు గడిచిపోతున్నాయి. కానీ కేసులో పురోగతి కనపడట్లేదు. విమర్శలకు ఇది సమయం కాదని షర్మిల సూచించారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలను తీసుకోవాల్సిన అవసరం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. నిర్భయ ఉదంతం తరువాత కాంగ్రెస్ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న అప్పటి యూపీఏ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని వైఎస్ షర్మిల గుర్తు చేశారు.

## కవచం అవుతుందా?

పార్టీలతో టచ్ లోకి వెళ్లడం వెనుక ఉన్నది ఇదే వ్యూహమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి అధ్వానంగా ఉందంటూ ఆయన ఇటీవల ఢిల్లీలో చేపట్టిన ధర్నాకు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన సమాజ్ వాదీ, తృణమూల్, శివసేనలకు చెందిన నాయకులు హాజరై జగన్ కు మద్దతు పలికారు. ఒక వైపు బీజేపీతో తన రహస్య మైత్రిని కొనసాగిస్తూనే.. మరో వైపు విపక్ష కూటమితో కూడా చేతులు కలిపేందుకు జగన్ చేస్తున్న ప్రయత్నాల వెనుక ఉన్న వ్యూహం ఒక్కటే. రాజకీయంగా అధికారం అన్నది ఇప్పట్లో కనీసం ఆలోచించడానికి కూడా వీల్లేని పరిస్థితి ఉండటంతో కనీసం కేసుల నుంచైనా రక్షణ ఉంటే చాలన్న భావనతో జగన్ జాతీయ స్థాయిలో పావులు కదుపుతున్నారని అంటున్నారు. దీనికి తోడు బీజేపీకి రాజ్యసభలో బలం లేదు కనుక తన పార్టీ సభ్యుల మద్దతు కోసం ఆ పార్టీ తన విషయంలో అంటే తన కేసుల విషయంలో దూకుడుగా వెళ్లదన్న ధీమా జగన్ లో కనిపిస్తోంది. కొద్ది రోజుల కిందట ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి బీజేపీకి వైసీపీ అవసరం ఉంది అనడం ఇందులో భాగమే. రాజ్యసభలో అవసరమైన ప్రతి సందర్భంలోనూ మద్దతు ఇస్తాం.. అందుకు ప్రతిగా మా అధినాయకుడి కేసుల విషయంలో మీ సహకారం కావాలన్న ప్రతిపాదనే ఉందని పరిశీలకులు అంటున్నారు. తెలుగుదేశం పార్టీకి పార్లమెంటులో 16 మంది ఎంపీలుంటే.. వైసీపీకి15 మంది ఎంపీలు ఉన్నారు. (రాజ్యసభలో 11, లోక్ సభలో 4) మేం ఎక్కడా తక్కువ కాదు అన్న సాయిరెడ్డి వ్యాఖ్యల వెనుక బీజేపీపై ఒత్తిడి తీసుకువచ్చే వ్యూహమే ఉందని చెబుతున్నారు. రాజ్యసభలో ఎన్డీయేకు అవసరమైన బలం లేనందున సహజంగానే వైసీపీకి కలుపుకొని వెళ్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంది. స్పీకర్ ఎన్నిక సమయంలో బీజేపీ నుంచి వైసీపీకి ఫోన్ రావడానికి కారణం కూడా ఇదే. అయితే ఈ పరిస్థితి ముందు ముందు ఉండే అవకాశం లేదు. ఎందుకంటే వచ్చే నెలలో 12రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఆ ఎన్నికలలో బీజేపీ సునాయాసంగా 11 స్థానాలను గెలుచుకుంటుంది. అప్పుడు ఇక కేంద్రంలోని మోడీ సర్కార్ కు జగన్ పార్టీ ఎంపీల అవసరం ఉండదు. ఇక జగన్ క్విడ్ ప్రోకో ప్రతిపాదనలను లెక్క చేయాల్సిన అవసరం ఉండదు. దీంతో జగన్ ఇక పూర్తిగా కాంగ్రెస్ కూటమితో చెట్టాపట్టాలేసుకుని బీజేపీకి వ్యతిరేకంగా నిలవడం ఒక్కటే మార్గం. తన కేసుల విషయంలో సత్వర విచారణ ఆరంభమైతే కాంగ్రెస్ కూటమిలో భాగస్వామిని కావడం వల్లనే రాజకీయ వేధింపులు అంటూ ఎదురు దాడికి అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఆయన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్తో భేటీ లో కాంగ్రెస్ హైకమాండ్ తో సంప్రదింపులకు మార్గం సుగమం చేసుకున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే జగన్ వ్యూహాలు సక్సెస్ అవుతాయా లేదా? అన్న సంగతి ముందు ముందు తేలుతుంది.

## ఎడిటర్ వాయిస్

# చేయూత లేని చేనేత

చేనేత రక్షణకు సహకార రంగం అవసరమని అనేక ఆందోళనలు జరిగిన నేపథ్యంలో 1964లో సహకార రంగ చట్టం వచ్చింది. ఆ చట్టం ద్వారా చేనేత కార్మికుల షేర్ ధనంతో, సొసైటీలో సభ్యులుగా చేరిన వారితో కమిటీ ఏర్పడి, ఆ కమిటీ నాయకత్వంలో ప్రభుత్వ సహకారంతో సొసైటీలు నడవాలని ఆ చట్టం చెప్తోంది. అదే కాలంలో సహకార సంఘాలు తయారు చేసిన వస్త్రాలను మార్కెటింగ్ చేయటం కోసం ఆప్కోను ఏర్పాటు చేశారు. అదే సందర్భంలో ప్రైవేటు సెక్టారులోని మాస్టర్ వీవర్ల దగ్గర తయారైన వస్త్రాలు కొనుగోలు చేయటానికి ఆప్టెక్స్ సంస్థను ఏర్పాటు చేశారు. ఆచరణలో చేనేత కార్మికుల నాయకత్వాన సహకార సంఘాలు పని చేసినంతకాలం సహకార రంగం కొంత అభివృద్ధి చెందింది. పట్టణాలలో ఆప్కో షోరూంల ద్వారా చేనేత అమ్మకాలు జరిగి చేనేత కార్మికులకు పని దొరికింది. కానీ పాలక వర్గాలు చేనేతపై దృష్టి పెట్టకపోవటంతో సహకార సంఘాలకు ఇవ్వాల్సిన రిబేటు, చేనేత కార్మికులకు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మజూరి పెంచకపోవడంతో చేనేత కార్మికులు ప్రైవేటు సెక్టారులోని మాస్టరు వీవర్ల దగ్గర నేత నేయటానికి మరలారు. దీనికితోడు సహకార రంగంలోకి రాజకీయ నాయకులు ప్రవేశించ సాగారు. దీంతో అధికార పార్టీ వారు ఆ సొసైటీ పాలక వర్గంగా ఎన్నికవుతున్నారు. ఆ పాలకవర్గం, చేనేత జౌళి శాఖ అధికారులు కుమ్మక్కై వస్తున్న నిధులను సహకార సంఘంలో ఉపయోగించకుండా దారి మళ్లించి అవినీతికి పాల్పడుతున్న ఘటనలు ఎన్నో. సహకార రంగం దివాళా తీసే పరిస్థితికి రావటం, సొసైటీ ప్రెసిడెంట్లు అవినీతితో లక్షల రూపాయలు పోగేసుకోవటం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా చేనేత కార్మిక సంఘాలు, చేనేత సొసైటీలకు నిధులు కేటాయించి సహకార సంఘాలను బలోపేతం చేయాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని ఆందోళనలు జరిగాయి. ఈ సందర్భంలో ఎన్‌టిఆర్ నష్టాలలో నడుస్తున్న సొసైటీలను లాభాలలో నడుస్తున్న సొసైటీలలో విలీనం చేశారు. ఈ విలీనంతో లాభాల బాటలో నడుస్తున్న సహకార సంఘాలు కూడా దివాళా తీశాయి. దీనికి మరొక కారణం సహకార సంఘాలు నాబార్డు దగ్గర అప్పు తీసుకొచ్చి వస్త్రాలు తయారు చేస్తాయి. ఈ వస్త్రాలను ఆప్కో కొనుగోలు చేస్తుంది. ఆ వస్త్రాలను 6 శాతం లాభంతో కొనుగోలు చేస్తుంది. కొనుగోలు చేసిన వస్త్రాలకు సంవత్సరాల తరబడి ఆప్కో డబ్బు చెల్లించలేకపోవటంతో సొసైటీలు నాబార్డు దగ్గర తీసుకున్న అప్పుకు వడ్డీ చెల్లించాలి. ఆ వడ్డీ మూడు నెలలకు ఒకసారి 13 శాతంతో కలిపి లెక్క కడతారు. ఆ విధంగా సొసైటీలు దివాళా తీస్తున్నాయి. ఇప్పటికి సహకార రంగంలో పని చేస్తున్న సొసైటీలకు పావలా వడ్డీ, యారన్ సబ్సిడీ, రిబేటు, త్రిఫ్టు ఫండు కింద 80 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది. పనిచేస్తున్న సొసైటీలు ఈ డబ్బులేవీ రాక, కార్మికులకు పని చూపించలేక, చేసిన పనికి మజూరి సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాయి. సొసైటీలో ఒక్క మగ్గం కూడా పని చేయకుండా సొసైటీ పేరు మాత్రమే ఉండి, పని చేస్తున్నట్లు రికార్డులు తయారు చేసి, వస్తున్న రాయితీలు మొత్తం సొసైటీ ప్రెసిడెంటు చేనేత జౌళి శాఖ అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతూ దిగమింగుతున్న పరిస్థితి ఉన్నది. చేనేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాజీవ్ విద్యా మిషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు ఉచితంగా చేనేత వస్త్రాలు ఇవ్వాలని చట్టం చేసింది. దీంతో మన రాష్ట్రంలో చేనేత మగ్గాలపై వస్త్రాలు తయారు చేయిస్తే సంవత్సరం పొడవునా చేనేత కార్మికులకు పని దొరుకుతుందని, చట్ట ప్రకారం మజూరి తగినంత వస్తుందని ఆశించిన చేనేత వర్గానికి పాలకులు వెన్నుపోటు పొడిచారు. చేనేత వస్త్రాలకు బదులు పవర్‌లూం వస్త్రాలు ఇచ్చి చేనేత వస్త్రాలుగా రికార్డులు తయారు చేసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# యుద్ధాలతో ప్రాణాంతక రోగాల విజృంభణ



యుద్ధాల వల్ల, ఒకవైపు ఆయుధ పరిశ్రమలు బాగు పడుతున్నాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం పట్టు పెంచుకుంటోంది. మరోవైపున పౌర జనాభాకు యుద్ధ ప్రాంతంలో ఉండేవారికే కాకుండా, బయట ఉండే వారికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతోంది. యుద్ధాల వల్ల అంటువ్యాధులు, మహమ్మారులు ప్రబలుతాయి. ఆరోగ్య సంక్షోభాలు వస్తాయి. ఏ యుద్ధ చరిత్ర చూసినా ఇదే కనిపిస్తుంది. పోలియో వ్యాప్తి : గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, ఊచకోత పోలియో ప్రబలడానికి కారణమవుతున్నది. టీకాల కార్యక్రమం ఆగిపోవడం వల్ల, మురుగు నీటి వ్యవస్థ విచ్ఛినం కావడం వల్లా యుద్ధానికి ముందు నియంత్రణలో ఉన్న పోలియో, మళ్లీ విజృంభిస్తున్నదని డబ్ల్యు.హెచ్.ఓ చెబుతున్నది. క్రిక్కిరిసిపోయిన శరణార్థుల గుడారాల శిబిరాల్లో ఇది మరింత ఎక్కువ. ఇజ్రాయిల్ విచక్షణారహితంగా చేస్తున్న బాంబుల దాడి వల్ల, వ్యాక్సిన్లతో సహా ఇతర అత్యవసర వైద్య సరఫరాలు ఆగిపోయాయి. తొమ్మిది నెలలుగా వ్యాక్సిన్లు లేకపోవడంతో వారికి–పోలియో పెరిగే ప్రమాదం తీవ్రమౌతోంది. వ్యాక్సిన్ సక్రమంగా ఇవ్వకపోతే వచ్చే 'వ్యాక్సిన్ పోలియో' కూడా కనిపిస్తోంది. తక్షణం ఈ సంక్షోభంలో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ సమాజం బాధ్యత. సురక్షిత నీరు, శానిటేషన్ లేకపోవడం వల్ల ఇతర అంటువ్యాధులూ పెరుగుతున్నాయి. హెపటైటిస్–ఎ కేసులు బాగా పెరుగుతున్నాయి. ఈ విషయం ఐక్యరాజ్యసమితే చెప్పింది. అక్టోబర్ నుండి 4000 కేసులు రిపోర్టు అయ్యాయి. ఈ పరిస్థితులలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పది లక్షల పోలియో వ్యాక్సిన్లను గాజాకు పంపుతున్నట్లు తెలిపింది. పసిపిల్లలను రక్షించి జబ్బు వ్యాప్తిని నిరోధించటానికి ఉద్దేశించినది ఇది. యుద్ధం, అస్థిరతలు ఉన్న పరిస్థితుల్లో ఇదంతా సాధ్యమవుతుందా అనే సందేహం ఉండనే ఉంది. వ్యాక్సిన్లను ఇజ్రాయిల్ సైన్యం వరకు ఇస్తే చాలనే సంకుచిత అభిప్రాయంతో ఇజ్రాయిల్ ఆరోగ్య అధికారులు ఉన్నారు. కానీ వైరస్‌లు మనుషులు పెట్టుకొన్న సరిహద్దులను లెక్కచేయవు. అవి అన్ని వైపులా వ్యాపిస్తాయి. వెంటనే తగిన చర్యలు తీసుకొని వైద్య సేవలు పునరుద్ధరించక పోయినట్లయితే, గాజాకే కాదు%ఔ%పాలస్తీనా పౌరులకే కాదు%ఔ% ఆ ప్రాంతమంతటా ఒక ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. గాజాలో ఉన్న బాధిత ప్రజల ఆరోగ్యానికి, భద్రతకూ, మానవీయ సహాయానికి అంతర్జాతీయ సమాజం ప్రాధాన్యతనివ్వాలి. ఇప్పటి వరకు, ఇజ్రాయిల్ పాలస్తీనాపై మొదలెట్టిన ఈ యుద్ధం, ఊచకోతలో, 18 లక్షల అంటువ్యాధుల కేసులు రిపోర్ట్ అయ్యాయి.

**యాంటీబయాటిక్ రెసిస్టెన్స్–సూపర్ బగ్‌లు :** యాంటీబయాటిక్స్‌ను సక్రమంగా వాడకపోతే, యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ వస్తుంది. అంటే సూక్ష్మజీవులు యాంటీబయాటిక్స్ వల్ల నశించకుండా, వాటికి అలవాటు పడి, తట్టుకొని మరింత శక్తివంతంగా తయారవుతాయి. ఇటువంటి బ్యాక్టీరియాలనే సూపర్ బగ్స్ అంటారు. యుద్ధాలు ఇటువంటి సూపర్ బగ్స్ తీవ్రతను, వ్యాప్తిని పెంచుతాయి. 2003లో అమెరికా ఇరాక్‌ను ఆక్రమించిన యుద్ధం తరువాత, సైనికుల్లో ఇవి కనిపించాయి. పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు ఇవి విజృంభిస్తాయి. ఉక్రెయిన్, గాజా ప్రాంతాలలో, దెబ్బతిన్న ఆసుపత్రులలో ఇవి సులభంగా సైనికుల నుంచి పౌరులకు సోకుతాయి. మందుపాతరల శకలాలు, మిస్సైల్ శకలాలలో, భార లోహ శకలాలలో కూడా ఈ బ్యాక్టీరియా ఉండి, పరిస్థితిని దిగజారుస్తాయి. అమెరికా, నాటో వత్తాసుతో జరుగుతున్న ఈ యుద్ధాలు%ఔ% ప్రజారోగ్య సంక్షోభాలకు యాంటీబయాటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియాల ఆవిర్భావానికి కారణమవుతున్నాయి. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ తగ్గించాలని ప్రపంచవ్యాప్తంగా ఒక సాధారణ ప్రచారం జరుగుతోంది. కానీ రెండు దశాబ్దాలుగా, యుద్ధాల వల్ల, ఇటువంటి రెసిస్టెన్స్ పరిస్థితి ఏర్పడితే దాన్ని, పట్టించుకోవడం లేదు. వాతావరణ మార్పు లాగా ఇది కూడా ఎప్పుడో, నిదానంగా వచ్చే సమస్యగా భావిస్తున్నారు. రాజకీయ నిర్లక్ష్యం, ఆర్థిక వనరుల కేటాయింపులలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో కొత్త యాంటిబయాటిక్స్‌ను కనుగొనాలన్నా, ప్రత్యామ్నాయ వైద్యాలు ఆవిష్కరించాలన్నా, అంతర్జాతీయ సహకారం అవసరమని గ్రహించాలి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ లాంటి చోట్ల సూపర్ బగ్స్‌ను ఎదుర్కొనే పరిశోధనలు చేస్తున్నారు. 'జోసురాబాల్ పిన్' అనే మందుపై మొదటి దశ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ ఇది ఒక మానవీయ సమస్య అనీ, రాజకీయ సమస్య అనీ గుర్తించాలి. దీనికి దీర్ఘకాలిక, రాజకీయ పరిష్కారాలు ఉంటాయి కానీ, శాస్త్ర సాంకేతిక పరిష్కారాలు ఒకటే చాలవు.


**చరిత్రలో యుద్ధాలు, వ్యాధులు :** యుద్ధాలు మనుషుల్ని నిలువ నీడ లేకుండా చేసి తరిమివేస్తాయి. ఆరోగ్య వ్యవస్థలను దెబ్బ తీస్తాయి. అయితే మహమ్మారులు యుద్ధాలను కూడా తీవ్రతరం చేస్తాయి. అవి జాతీయవాదాన్ని, జాత్యహంకారాన్ని రంగంలోకి తీసుకువస్తాయి. ఉదాహరణకు, కోవిడ్ 19 యూరప్‌లో 'నగార్నో–కారబాఖ్' సంఘర్షణలను తీవ్రతరం చేసింది. అక్కడ 30 ఏళ్లలో ఏనాడూ జరగనంత మరణహోమం చోటుచేసుకుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సైన్యం తరలింపులు, మిలిటరీ క్యాంపులు అంటువ్యాధుల వ్యాప్తికి కావాల్సిన పరిస్థితులు సృష్టించాయి. ఆనాడు, తట్టు (మీజిల్స్), క్షయ (టి.బి) లాంటివి సైనికుల్లో మామూలైపోయాయి. విజృంభిస్తున్న జబ్బుల్ని నియంత్రించడం వీలు కాలేదు. యుద్ధం వల్ల ఆరోగ్య వ్యవస్థలు దెబ్బతినడం ఇందుకు కారణం. వియత్నాం యుద్ధంలో (1955–75) కూడా ఇదే జరిగింది. మలేరియా, ఇతర ఉష్ణ మండల జబ్బులు చెలరేగాయి. సైన్యం తరలింపులు, జనాభా స్థానభ్రంశాలు ఇందుకు కారణం. మొదటి ప్రపంచ యుద్ధం (1918–19)లో ఇన్‌ఫ్లుయంజా పాండమిక్ వచ్చింది. యుద్ధాలలో మహమ్మారులు ప్రబలుతాయనటానికి ఇదో ఉదాహరణ. మొదట అమెరికన్ మిలిటరీ క్యాంపులలో ఇది కనిపించింది. కిక్కిరిసిన ప్రయాణాలతో వైరస్ వ్యాప్తి చెందింది. ఆనాడు అక్కడ ఉన్న దుర్భర పరిస్థితులు, పౌష్టికాహార లోపం, అపరిశుభ్రత ఇన్‌ఫ్లుయంజా వ్యాప్తిని ఎగదోశాయి. రోగనిరోధక శక్తి తగ్గి సెకండరీ ఇన్ఫెక్షన్లూ తయారయ్యాయి. ఈ యుద్ధంలో మొత్తం మీద ఐదు కోట్ల మంది ప్రపంచ వ్యాప్తంగా చనిపోయి ఉంటారని ఒక అంచనా. చరిత్రలో సైనిక దళాలు ఎక్కడ ఉంటే, వాటి వెంటే జబ్బులు వచ్చాయి. యుద్ధాలలో చనిపోయే వారి కంటే జబ్బులతో చనిపోయే వారే ఎక్కువ. ఇది రుజువైన విషయం. మరో ఉదాహరణ ఏమంటే, అమెరికన్ సివిల్ వార్ (1861–1865)లో మీజిల్స్, డీసెంట్రీ, స్మాల్‌పాక్స్ వల్ల యుద్ధాలలో కంటే ఎక్కువ మంది చనిపోయారు. కారణం దుర్భరమైన పారిశుధ్య పరిస్థితులే. క్రిమియన్ యుద్ధం (1853–1856)లో, యుద్ధ గాయాల కంటే ఎక్కువగా కలరా, టైఫస్‌ల వల్ల చనిపోయారు. నిజానికి ఈ అంటువ్యాధులను నిరోధించవచ్చు. కానీ యుద్ధాల వల్ల దెబ్బతినే పారిశుధ్య పరిస్థితులు దానికి అడ్డంకిగా ఉంటాయి.

క్రిమియన్ యుద్ధం తర్వాత ఫ్లోరెన్స్ నైటింగేల్ గణాంకాలతో ఇటువంటి మరణాలను నిర్ధారించడం, చాలామందిని ఆలోచించేలా చేసింది. ఆమె రూపొందించిన 'యుద్ధ పరిస్థితుల సవివరణాత్మక కథనాల' పద్ధతి ఆ తరువాత ప్రజారోగ్య అడ్వొకసీలో ఒక భాగంగా మారింది.

**ప్రపంచ ఆరోగ్యానికి ముప్పు :** యుద్ధానికి శాంతియుత పరిష్కారాల చర్చల్లో ప్రజారోగ్య వ్యవస్థల పునరుద్ధరణ కూడా ఒక భాగం కావాలి. ప్రపంచంలో ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడాలన్నా, ఒక సామాజిక సమ న్యాయం సాధించాలన్నా, యుద్ధాలకు మహమ్మారులకూ రెండింటికి పరిష్కారం సాధించాలి. వ్యాక్సినేషన్లు కూడా శాంతి సాధన ప్రయత్నాలలో భాగమవుతాయి. యుద్ధాల వల్ల మానవ ఆరోగ్యం చిన్నాభిన్న మవుతుందనేది స్పష్టం. యుద్ధ ప్రాంతాలలో బాధితులకు భద్రతను, ఆరోగ్యాన్ని మానవ సహాయాన్ని అందించే బాధ్యత అంతర్జాతీయ సమాజానికి ఉంటుంది. యుద్ధాలన్నీ ఆగాలి. అలాగే పాలస్తీనాలో జరుగుతున్న ఊచకోతను వెంటనే ఆపాలి. యుద్ధాల కారణంగా సూపర్ బగ్స్, వైరస్‌లు పెచ్చరిల్లి అంటువ్యాధులు ప్రబలి, మరో ప్రపంచ ఆరోగ్య సంక్షోభాన్ని సృష్టించవచ్చు. మరో, భయానకమైన మహమ్మారికి రంగం సిద్ధం కావచ్చు.

## కిసాన్ వాయిస్

# చెట్లు పెంచండి



ఎండా కాలం, సమయం మధ్యాహ్నం ఒంటిగంట. సూర్యుడు నిప్పులు గక్కుతున్నాడు, నాలుక పిడచకట్టుకు పోయింది. అలసి పోయాడు కేశవ. ఇంకా ఓ అరగంట నడిస్తే కాని తన ఊరు చేరడు. తను నడిచే దారి కిరువైపులా చెట్లు ఉండేవి. రోడ్డు విస్తరణ అని వాటిని నరికి వేశారు. పక్కన ఖాళీ స్థలం ఉన్నా ఏవైనా మొక్కలు నాటి ఉంటే ఈపాటికి పెద్ద చెట్లు అయి పాదచారులకు నీడ కల్పిస్తుండేవి. చెట్లను కొట్టినంత శ్రద్ధ నాటడంలో లేకపోయింది. అలాగే నడచుకుంటూ పోతున్నాడు. దూరాన ఓ వేప చెట్టు కనిపిస్తే త్వరగా చేరుకొన్నాడు, పక్కనే ఓ చేతి బోరు ఉంటే కొట్టుకుని నాలుక తడుపుకుని చెట్టు కింద విశ్రమించాడు. ఎవరో పుణ్యాత్ముడు చెట్టు వేశాడు, అరుగు కట్టించాడు, బోరు వేశాడు అనుకుని ఆలోచనతో నిద్రలోకి జారుకున్నాడు. కొంత సేపటికి 'లే బాబు అంటుంటే' మెలకువ వచ్చింది. రోడ్డు విస్తరణ చేయడానికి ఏవో కొలతలు తీసుకుంటున్నారు. ఓ వ్యక్తి చేతిలో గొడ్డలి ఉంది. అది చూడగానే అర్థమైంది కేశవకు. ఆ వ్యక్తి ఆ చెట్టును కొట్టడానికి సిద్ధంగా వున్నాడని. కొంత మంది బోరు పెకిలించే పనులలో ఉన్నారు. ఆ వ్యక్తి చెట్టును కొట్టబోతుంటే 'ఆగండి' అని కేకవేశాడు కేశవ. వేటు వేయబోతున్న వ్యక్తి చటుక్కున ఆగాడు.' పచ్చని చెట్టు, ఎంతో మందికి విశ్రాంతినిచ్చే చెట్టు ఎందుకు కొడుతున్నారు' అన్నాడు.'ఈ మలుపులో ఇది, బోరు అడ్డంగా ఉన్నాయి. అందుకే తొలగిస్తున్నాం' అన్నారు. ఆ మాట విని చింతాక్రాంతుడైనాడు కేశవ . ముందు ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలి అనుకుంటూ ఆరోజు నుంచి చెట్లను పెంచండి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లారు. అతను చేసే మంచిపనికి కొంత మంది తోడు అవడంతో చెట్లు లేని చోట విరివిగా చెట్లు నాటారు. కొంత కాలానికి కేశవ పేరు మారు మోగింది. చాలా మంది అతన్ని, అతని బృందాన్ని అభినందించారు. అంతటితో ఆగలేదు. వారిని ఆదర్శంగా తీసుకున్నారు. ప్రత్యేక రోజునో.. పండుగ రోజునో చెట్లు నాటటం అలవాటుగా మారింది. పుడమి పచ్చదనం సంతరించుకుంది.

# ఆలు వంకాయ ఫ్రై!



కావాల్సిన పదార్థాలు:
ఉడికించిన బంగాళాదుంపలు – పావు కిలో
చిన్న ముక్కలుగా తరిగిన వంకాయలు – పావు కిలో
ఉల్లిపాయ – 1 పెద్దది
పచ్చిమిర్చి – 2
తాళింపు దినుసులు – 2 టేబుల్ స్పూన్స్
కారం – 1 టేబుల్ స్పూన్
కచ్చాపచ్చగా దంచిన వెల్లుల్లిపాయలు – 5
పసుపు – అర టీ స్పూన్
నూనె – 2 టేబుల్ స్పూన్స్
ఉప్పు – రుచికి సరిపడా
దాల్చిన చెక్క పొడి – పావు టీ స్పూన్
లవంగాల పొడి – కొద్దిగా
కొత్తమీర –కొద్దిగా
కరివేపాకు: సరిపడ

**తయారీ విధానం :** ముందుగా కడాయిలో నూనె వేసి వేడి చేసుకోవాలి. తాళింపు దినుసులు వేసి వేయించుకోవాలి. తర్వాత అందులో వెల్లుల్లి రెబ్బలు, ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు వేయాలి. ఉల్లిపాయ వేగిన తర్వాత అందులో పచ్చిమిర్చి , వంకాయ ముక్కలు వేసి మీడియం మంటపై వేయించాలి. వంకాయ ముక్కలు వేగిన తర్వాత ఉప్పు, పసుపు, కారం వేసి కలపాలి. అందులో ఉడికించిన బంగాళదుంపలు వేయాలి. అంతా కలిసేలా బాగా కలుపుకుని మూతపెట్టి 5 నిమిషాలు చిన్న మంటపై మగ్గించాలి. తర్వాత కొత్తిమీర, దాల్చిన చెక్కపొడి, లవంగాల పొడి వేసి కలపాలి. మరోనిమిషం పాటువేయించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఇలా చేస్తే ఎంతో రుచికరమైన ఆలూ వంకాయ ఫ్రై రెడీ.


## భక్తి వాయిస్

# రాజ్యాన్ని కాపాడిన రాఖీ!

అగస్టులో వచ్చే శ్రావణమాసంలో పౌర్ణమిని, రాఖీపౌర్ణమిగా పిలుస్తారు. శ్రావణమాసం వచ్చిందంటే చాలు. ప్రతి అంగడిలోనూ రాఖీలు రెపరెపలాడతాయి. రక్తసంబంధం లేకున్నా, కులమతాలు ఒకటి కాకున్నా.. సోదరభావం అనే ఒకే ఒక్క బంధం వెల్లివిరుస్తుంది. అందుకే 1905లో బెంగాల్ విభజన సమయంలో రవీంద్రనాథ్ టాగూర్ ప్రజలంతా ఒక్కటయ్యేందుకు రక్షాబంధనాన్ని ఒక ఉద్యమంలా నిర్వహించేవారు. రాఖీ పండుగ ఈనాటిదా! ఒకప్పుడు యుద్ధానికి వెళ్లే వీరులకు విజయం దక్కాలని కోరుకుంటూ, స్త్రీలు రక్షాబంధనాలను చేతికి కట్టేవారు. పురాణాలలో కూడా రక్షాబంధనాల ప్రసక్తి చాలా చోట్ల వస్తుంది. లక్ష్మీదేవి, బలిచక్రవర్తికి రాఖీకట్టినట్లుగా... కృష్ణునికి, ద్రౌపది రక్షాబంధనాన్ని అందించినట్లుగా చెబుతారు. పురాణాలే కాదు చరిత్రలో కూడా రాఖీకి సంబంధించిన కథలు చాలానే ఉన్నాయి. మన దేశం మీదకి అలగ్జాండర్ దండెత్తి వచ్చినప్పుడు, అతణ్ని పురుషోత్తముడు అనే రాజు ఎదుర్కొన్నాడు. రోజులు గడిచే కొద్దీ యుద్ధంలో పురుషోత్తముడిదే పైచేయిలా కనిపించసాగింది. అతని చేతిలో అలగ్జాండర్ చనిపోవడం ఖాయమనుకున్నారంతా. ఆ విషయం తెలుసుకొన్న అలెగ్జాండర్ భార్య రొక్సానా, పురుషోత్తముడికి ఒక రాఖీని పంపిందని చెబుతారు. దాంతోపాటు యుద్ధంలో కనుక నా భర్త నీ కంటపడితే దయచేసి అతణ్ని ఏమీ చేయవద్దు. అన్న సందేశాన్ని కూడా అందించిందట. ఆ తరువాత యుద్ధంలో అలెగ్జాండర్ని హతమార్చే అవకాశం వచ్చినా పురుషోత్తముడు తన మాటను నిలబెట్టుకున్నాడట. అయితే ఈ విషయాన్ని ధృవీకరించేందుకు తగిన




ఆధారాలు ఏవీ లేవు. కానీ మొఘల్ రాజు హుమాయున్ రాఖీబంధానికి కట్టుబడిన విషయం మాత్రం రాజస్థాన్ చరిత్రలో కనిపిస్తుంది! 15వ శతాబ్దంలో రాజస్థాన్‌లోని చిత్తోడ్ ప్రాంతాన్ని, కర్నావతి అనే రాణి పాలించేది. ఒకసారి ఆమె మీదకు బహదూర్ షా అనే శత్రువు దండెత్తి వచ్చాడు. అతణ్ని తన శాయశక్తులా ఎదుర్కొంటానే, సాయానికి రమ్మంటూ అప్పటి ముఘల్ రాజు హుమాయున్‌కి రాఖీని పంపిందట కర్నావతి. దాన్ని అందుకున్న వెంటనే, హుమాయున్ తన సైన్యాన్ని చిత్తోడ్ వైపు మళ్లించాడు. ఆ యుద్ధంలో హుమాయున్, కర్నావతిని కాపాడలేకపోయినా... బహదూర్‌షాని మాత్రం ఓడించగలిగాడు. రాఖీ రోజు ఉదయాన్నే తలార స్నానం చేసి, మంచి బట్టలు వేసుకుని రాఖీకి సిద్ధపడతారు. అక్కచెల్లెళ్లంతా బుద్ధిగా కూర్చున్న అన్నదమ్ములకి రాఖీని కడతారు. రాఖీని



కట్టేటప్పుడు యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః ఎ తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల ఎఎ అన్న స్తోత్రాన్ని కూడా చదువుతారు. ఎలాగైతే ఆ విష్ణుమూర్తి, బలిచక్రవర్తిని బంధించాడో, నువ్వు అలాగే ఇతణ్ని అన్ని కాలాలలోనూ విడవకుండా ఉండు అని దీని అర్థం. ఆ తరువాత హారతిని ఇచ్చి, నుదుట తిలకాన్ని దిద్దుతారు. దానికి సంతోషపడిపోయే సోదరులు తమ ప్రేమకు గుర్తుగా వారికి చక్కటి బహుమతులను అందిస్తారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ ఆగస్టు/18/2024




www.viswamvoice.com

## కోల్‌కత్తాలో డాక్టర్ మౌనిత ఘటనపై
# రాజమహేంద్రవరంలో భారీ నిరసన ర్యాలీ

**ప్లకార్డులతో కథం తొక్కిన వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సులు**
**డాక్టర్ మౌనిత ఆత్మకు శాంతి చేకూరాలని**
**రాజమహేంద్రరం ఐఎంఎ క్యాండిల్ ప్రదర్శన**













**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కోల్ కత్తాలో డాక్టర్ మౌనిత ఘటనపై దోషులను తక్షణం పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ,డాక్టర్ మౌనిత ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో రాజమహేంద్రవరంలో శుక్రవారం రాత్రి వైద్యులు, వైద్య ప్రొఫెసర్లు, వైద్యనిపుణులు, వైద్య సిబ్బంది, నర్సులు, నర్సింగ్ విద్యార్థులు భారీ స్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీకి స్థానిక శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలియజేస్తూ తక్షణం దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ మౌనిత ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఐఎంఎ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ పిడుగు విజయభాస్కర్, డాక్టర్ కర్రి రామారెడ్డి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ అనసూయ ప్రియాంక మాట్లాడుతూ కోల్ కత్తా లో డాక్టర్ మౌమితపై జరిగిన అత్యాచారం చేసిన దుండగులను దోషులను తక్షణమే పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యవసర సేవలు తప్ప అన్ని అన్ని రకాల వైద్య సేవలు బందు చేస్తామని హెచ్చరించారు. హత్యను యావత్ దేశమంతా తీవ్రంగా ఖండించాలన్నారు. ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఒక డాక్టర్ గా సమాజానికి ఎంతో విలువైన సేవలు అందించాల్సిన మౌమిత జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరం హృదయ విధాయకరమన్నారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షంచాలని,వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి మౌమిత ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నగరంలోని అన్ని ఆసుపత్రుల వైద్యులు,వైద్య నిపుణులు, ప్రొఫెసర్లు,నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్య సిబ్బంది భారీ స్థాయిలో ఈ ర్యాలీలో పాల్గొని డాక్టర్ మౌమిత ఆత్మకు శాంతి చేకూరాలని నినదిస్తూ..కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఏవిఎ రోడ్ రామాలయం జంక్షన్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు సాగింది. ప్రెసిడెంట్ ఐఎంఎ డాక్టర్ గురు ప్రసాద్, ఫాగ్సీ రాజమండ్రి చైర్పర్సన్ అరుణ కుమారి,డాక్టర్ భాస్కర్ చౌదరి,డాక్టర్ కంటే వీరన్న చౌదరి,డాక్టర్ పెరుమాళ్లు పద్మజ,డాక్టర్ బలభద్ర వెంకట్ రాజు, డాక్టర్ ఏవీ సుబ్బ రావు,ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ,ఏబీవీపీ , పారామెడికల్ సిబ్బంది,మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్,పీడీఎస్సీ తదితర సంఘాలు మద్దతుగా తెలిపారు.



## ఆగస్టు 21న బంద్‌కి సానుకూలంగా స్పందించిన
# ప్రజా ప్రతినిధులు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

ఈనెల 1వ తేదీన రాజ్యాంగానికి విరుద్ధంగా వర్గీకరణ మరియు క్రిమి లేయర్ అనే చట్టం తీసుకు రావడానికి పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఈనెల 21 వతేదీన దళిత మేధా సంఘాలు భారత్ బంద్ కు పిలుపునివ్వడం నేపథ్యంలో బంద్ కు మద్దతునివ్వాలని కోరుతూ అమలాపురం ఎస్సీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును, ఎంపీ గంటి హరీష్ మాధుర్ ను, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ లను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు జెఏసి ఆధ్వర్యంలో కలవడం జరిగింది, ఈ సందర్భంగా మాలమహానాడు జాతీయ నాయకులు పండు అశోక్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరుపై అదేవిధంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పూర్తి రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని ఇది కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందని తక్షణమే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత మేధావులు ప్రజా సంఘాలు భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ఈ బంద్ కు స్వచ్ఛందంగా రాజకీయ పార్టీలకు అతీతంగా బంద్ కు సహకరించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులను కలవడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు జగడం సత్యనారాయణ, ఎంఏకే భీమారావు, పెయ్యల పరుశురాముడు,జల్లి శ్రీనివాస రావు, ఉండ్రు బాబ్జి, నాతి శ్రీనివాసరావు,చీకురుమెల్లి కిరణ్ కుమార్, యలమంచిలి బాలరాజు, బొంతు రమణ, ఆటో యూనియన్ నాయకులు ఊటాల వెంకటేష్, మోకా శ్రీను,గెల్లా రాజేంద్ర, బొంతు రాజేంద్ర ప్రసాద్,ఉబ్బన శ్రీనివాసరావు, దళిత విద్యార్థి సంఘం నాయకులు మెండి డేవిడ్ అంబేద్కర్, సాపే రమేష్, బుడుగు అర్జున్, సందీప్,బూసి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరం ఏకలవ్య స్కూల్ విద్యా కమిటీ
# చైర్మన్‌గా జల్లి నరేష్



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం లోని లక్కవరం ఏకలవ్య స్కూల్ చైర్మన్గా జలి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు శనివారం నిర్వ హించిన పాఠశాల విద్యా కమిటీ సమావేశంలో సభ్యులందరూ జలి నరేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన చైర్మన్ జలి నరేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అదేవిధంగా విద్యా ర్థులకు అన్ని రకాలుగా మెనూ సదుపాయం ఇతరత్రా సదు పాయాలు అన్ని రకాలుగా అందేలా చర్యలు తీసుకుంటానని విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రమాణం చేశారు.

## గ్రామీణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి సూర్యనారాయణ రెడ్డి
# సేవలు చిరస్మరణీయం

**దేశ ఆర్థికాభివృద్ధి విద్యాభివృద్ధి తోనే సాధ్యం**

**భారతీయ సంస్కృతి ఇనుమడించేలా తరగతి గదిలో విద్యా బధన జరగాలి**

**మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ ఆర్థికాభివృద్ధి విద్యాభివృద్ధి తోనే సాధ్యమని, భారతీయ సంస్కృతి ఇనుమడించేలా తరగతి గదిలో విద్యా బోధన జరగాలని మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన రాయవరంలో సాయి తేజ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వ్యవస్థాపకుడు కర్రి సూర్యనారాయణ రెడ్డి తొలి వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యా అధితులుగా పాల్గొని మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కోట్ల నిధులు మంజూరు చేస్తున్నా యన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి విద్యాభివృద్ధి తోనే సాధ్యమని ఎమ్మెల్యే జోగేశ్వరరావు అన్నారు. ఆధునిక విద్యను బోధించే క్రమంలో మన సంస్కృతి సంప్రదాయాలను విస్మరించరాదని బాజాప ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. సూర్యనారాయణ రెడ్డిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తొలితగా పాఠశాల ఆవరణలో సూర్యనా రాయణ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యేలు జోగేశ్వర రావు, రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యేలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాయవరం ఎంపీపీ నౌడు వెంకట రమణ, ఎంఈఓ ఎర్రమాటి సూర్యనారా యణ, సర్పంచులు చంద్రమళ్ల రామకృష్ణ, చాట్రాతి జానకి రాంబాబు, వైద్యులు డాక్టర్. జి.ఎస్.ఎన్. రెడ్డి, డాక్టర్ టి నవీన్, డాక్టర్ జి గోపిరవితేజ రెడ్డి, తేతల సుబ్బిరామిరెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ కర్రి భానురేఖ, చైర్మన్ కర్రి సందీప్ రెడ్డి, ఏవో పొలిమాటి సుధాకర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బెంగాల్ ఘటన నిందుతులను
# కఠినంగా శిక్షించాలి






**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైద్యురాలిపై జరిగిన అఘాయిత్యాన్నినిరసిస్తూ రాయవరం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. బెంగాల్ కలకత్తాలో జూనియర్ వైద్యురాలు పై జరిగిన హత్యాచారన్ని నిరసిస్తూ శనివారం రాయవరం, మాచవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు స్థానిక రాయవరం పీహెచ్సీ నుండి తహసిల్దార్ కార్యాలయం కార్యాలయం వరకు ధర్నా చేపట్టి ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేప థ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు మినహా ఒపి సేవలను నిలిపివేశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ ప్రధాన వైద్యులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులపై దాడులు జరగడం దారుణం అన్నారు. వైద్యులపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వైద్యులు డిమాండ్ చేశారు. ప్రజలకు వైద్యం అందజేయడం తమ బాధ్యత అని వారి మీద దాడులు జరగకుండా అడ్డుకోవలసిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. అత్యాచారం హత్య చేసిన నిందితులను చట్టప్ర కారం కఠినంగా శిక్షించాలన్నారు.

ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, పోలీస్ స్టేషన్, తాసి ల్దార్ కార్యాలయాల్లో వున్నా అధికారులకు వినితి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాయ వరం, మాచవరం ప్రాథమిక ప్రభుత్వ హాస్పిటల్స్ ప్రధాన వైద్యులు సిహెచ్ రమ్యశ్రీ, వి అణిరుద్, ఎం శ్రీనివాస్, కె మణికంఠ, ఎంపిహెచ్ ఈ ఓ..తులసీదాస్, ఎంపిహెచ్ ఎస్..గోపాలకృష్ణ, హెచ్ ఎస్ జె.శంకర్, హెచ్ఈ ఏ.సరోజిని, సి హెచ్ఓలు, ఎంపిహెచ్ఏలు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, రాయవరం, మాచవరం ప్రాథమిక హాస్పటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం మరిచిన మైనింగ్ మాఫియాను
# పట్టించుకోని ప్రభుత్వాలు



**ప్రజల ఇళ్లస్థలాలను ఆనుకొని 20 అడుగుల లోతు చెరువులు**





**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొండగుంటూరు గ్రామంలో మైనింగ్ మాఫియా రెచ్చిపోతున్నారు అదికారుల అండతో వారిని మచ్చిక చేసుకుని ఎంతో ఎత్తైన కొండలను పిండిచేస్తున్నారు గత ప్రభుత్వం ప్రజల నివాసం కోసం ఇచ్చిన ఇళ్ళస్థలాలను ఆనుకొనీ ఎత్తైన కొండలను పరిమిషన్స్ లేకుండా దోచుకున్నది కాక ఇళ్ళస్థలాలను ఆనుకొని ఇరవై అడుగుల లోతుగా చెరువులను తవ్వేస్తున్నారు అన్యాంగా ప్రభుత్వ ఆదాయం దోచుకుంటూ ఉన్నారు ఇది తెలిసినా తెలియని పరిస్థితి లొ అదికారులు నాయకులు చోద్యం చూస్తున్నారు రేపు అదే స్థలాలలో ఇళ్ళు నిర్మిస్తే కూలడం కాయం అని తెలుసు ప్రభుత్వాలు మారినా మాఫియా మారలేదు ఎవరికి ఎంత అంటు పంచుకుంటూ ప్రజలను ముంచుకుంటూ పోతుంటే పట్టింపు లేకుండా ప్రభుత్వాలు అధికారులు ఉన్నారంటు గ్రామ ప్రజలు అంబ్యతంరం వ్యక్తం చేస్తున్నారు. మాకు మంచి రోజులు వస్తాయని అనుకున్నాము కాని మమ్మల్ని ముంచేరోజులే వస్తున్నాయి ఈ మైనింగ్ ఆగేదే లేదా ..అంటు వారి బాదను వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి నరసింహా స్వామి కళ్యాణం



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:**

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం విజయదుర్గపీఠం వేదపండితులు ఘనంగా నిర్వహించారు. మండలం వెదురుపాక విజయదుర్గా పీఠం 52వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా రెండొవ రోజు శనివారం అహోబిలం వేదపండితులచే శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. తొలుతగా సుదర్శన చక్రం, లక్ష్మీనరసింహస్వామికి పంచ ద్రవ్యాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి కల్యాణం విశిష్టతను వివరించారు. అన్నవరం వేదపండితులచే పీఠంలో ఉన్న అనంతలక్ష్మి సహిత వీరవెంకట సత్య నారాయణస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ జరిపి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా పీఠాధిపతి గాడ్ ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ లక్ష్మినరసింహస్వామి, సత్యదేవుడి కల్యాణం విశిష్టతను వివరించారు. అనంతరం విజయదుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో అన్నసమారాధన చేశారు. ఈకార్యక్రమంలో పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపి రాజు, విజయదుర్గా సేవాసమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్యవెంకటకామేశ్వరి, పెద్దపాటి సత్య కనకదుర్గ, బలిజేపల్లి రమ, పీఠం పీఆర్వో బాబి తదితరులుఎపాల్గొన్నారు.

# 100 శాతం రాయితీతో ఆయిల్ పామ్ సాగు చేయండి

## పల్లపుచామవరంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :ఆయిల్ పామ్ సాగు చేయండి... అందుకు ప్రభుత్వం నుంచి 100 రాయితీ పొందండి అని శంఖవరం, రౌతులపూడి మండలాల ఉద్యానవనశాఖ అధికారి హెచ్. అరుణ్ కుమార్ పిలుపును ఇచ్చారు. ఈ సదవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలని ఆయన సూచించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం పల్లపుచామవరం గ్రామంలో ఉద్యానవన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంయుక్త అధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ అవగాహన కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఓ రైతు పొలంలో నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు ప్రభుత్వం వంద శాతం రాయితీ ఇస్తుందని, ఒక్కో ఆయిల్ పామ్ మెక్క కొనుగోలు ధర సుమారు రూ.193 వరకూ ఉంటుందని, ఒక్కో హెక్టారు (రెండున్నర ఎకరాల)కు సుమారు 143 మొక్కల వరకూ అవసరం అవుతాయని, వీటిని రైతులకు పతంజలి ఫుడ్స్



లిమిటెడ్ సంస్థ ఉచితంగా అందిస్తుందని ఆయన వెల్లడించారు. రైతులకు పామాయిల్ మొక్కలను ఉచితంగా అందించేందుకు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికీ మధ్య పరస్పర అంగీకారం ఉన్నందున, రైతులకు ఒక్కో హెక్టారుకు పతంజలి ఫుడ్స్ సంస్థ ఉచితంగా అందించే ప్రతీ 143 మొక్కలకు రూ. 27,000 చొప్పున ఆ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వెల్లడించారు. దీనికి అదనంగా ఆయిల్ పామ్ సాగులో అంతర పంటల సాగుకు హెక్టారుకు ఏడాదికి రూ. 5,250 చొప్పున నాలుగేళ్లలో రూ. 21,000 రాయితీ ప్రభుత్వం నుంచి రైతులకు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట ప్రకృతి విపత్తుల నుంచి తట్టుకోగల పంటని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలు, మార్కెట్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు రైతు సేవా కేంద్ర అధికారుల ద్వారా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలని తన వెంట ఉన్న రైతులకు అరుణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ జె.అయ్యప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఎం.చక్రధర్, పడాల చిట్టిబాబు, ఆదర్శ రైతు, స్థానిక రైతు సేవా కేంద్రం అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక క్వారీ ఏరియా సింహాచలనగర్ లో వేంచేసియున్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం, కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవసరాల కిరణ్ స్వామి ఉదయం పంచామృతాభి షేకం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన చేసి, హారతులు ఇచ్చారు. అనంతరం బేడ (పల్లకి) సేవ నిర్వహించారు. స్త్రీమూర్తులకు రూపులు ఉచితంగా అందజేశారు. కాగా రాఖీ పౌర్ణమి సందర్భంగా 19వ తేదీ సోమవారం ఉదయం 9గంటలకు హయగ్రీవ జయంతి సందర్భంగా చిన్నారులచే హయగ్రీవ పూజ జరుగుతుంది. ఉచితంగా అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## కొత్తపేటలో వైద్యాధికారులు నిరసన



కొత్తపేట ఆగస్ట్ 17. విశ్వం వాయిస్ న్యూస్.మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలని ప్రజా ఆరోగ్యం కోసం పాటు పడే వైద్యులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని కొత్తపేట, రావులపాలెం మండల ప్రభుత్వ మరియు ప్రైవేటు డాక్టర్లు తెలిపారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట పాత బస్టాండ్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు.అక్కడ నుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఆర్డిఓ ఆఫీస్ వద్ద నిరసన చేపట్టారు.తదుపరి ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 36 గంటల పాటు నిరంతరం సేవలందిస్తున్న ఒక వైద్యాధికారినిపై అత్యాచారం చేసి హత్య చేయటం చాలా దారుణమని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఇకపై దేశంలో ఎక్కడా కూడా మహిళా డాక్టర్ లపై ఇటువంటి సంఘటనలు జరగకుండా డాక్టర్లు కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డా. శేషుబాబు, కే.వీర్రెడ్డి,భాస్కర్ నాయుడు,దుర్గావతి, ఎం.గంగిరెడ్డి,భీమారెడ్డి,సుమలత,రమేష్ రెడ్డి,మెంటే ఉదయ్ భాస్కర్,అనూష,తరుణ,మధుకర్, గన్నవరపు దుర్గా ప్రసాద్, ఎం.వంశీ,మోహన్ హనుమాన్, దుర్గాకుమారి,శ్రీ దివ్య, ఎస్.నిహారికా,ఎ.శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటి స్నేహితుడు ఉండడం నా అదృష్టం

## కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి సంస్మరణ సభలో ఉండవల్లి నివాళి

–రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: అజాత శత్రువు లాంటి కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి తనకు స్నేహితుడు కావడం తన అదృష్టమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ అన్నారు.ఎవరినీ పల్లెత్తు మాట కూడా అనకుండా,ఎక్కడ పరుష పదజాలం వాడకుండా జీవితాన్ని సాగించిన ధన్యుడు చంద్రశేఖర్ రెడ్డి అని ఆయన కొనియాడారు.చీఫ్ మెరైన్ ఇంజనీర్ గా పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డి ఈనెల 11న కన్నుమూసిన సంగతి తెల్సిందే. స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలు బుక్ బ్యాంకు లో శనివారం ఉదయం సంస్మరణ సభ నిర్వహించారు.ఈసందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు పుష్పాంజలి ఘటించారు. ఆయన ఆత్మశాంతికోసం సభలో రెండు నిముషాలు మౌనం పాటించారు. అనంతరం ఉండవల్లి మాట్లాడుతూ హైస్కూల్ దశలో స్నేహితుడైన చంద్రశేఖర్ రెడ్డి చివరి వరకు ఆ స్నేహాన్ని ఎంతో ఆత్మీయంగా కొనసాగించాడని,నేనంటే వల్లమాలిన అభిమానం చూపించాడని అన్నారు. అద్దెతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్ కార్యాలయం కోసం తన ఇంటిని ఇచ్చాడని ఆయన గుర్తుచేసారు. చాలా అమాయకంగా కనిపించే చంద్రశేఖర్ రెడ్డి తన రెండో కొడుకు పెళ్ళిలో చేసిన డాన్స్ ఇప్పటికీ కళ్ళముందు మెదులుతోందన్నారు. తనకు హైస్కూలు దశలో స్నేహితులుగా పరిచయమై, జివిఎస్ ప్రసాద్, మైలవరపు సాంబశివరావు,కొవ్వూరు చంద్రశేఖర్ రెడ్డి తనపట్ల అవ్యాజమైన ప్రేమ చూపించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇలాంటి స్నేహితులను కోల్పోవడం తీరని లోటన్నారు. మరణం అనేదే ఎవరికైనా తప్పదని అయితే కొంచెం ముందు వెనుకా ఉంటాయని ఉండవల్లి పేర్కొంటూ ఎప్పుడు వస్తుందో తెలియని మరణం కోసం భయపడకుండా



ఉండాలన్నారు.మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఎప్పుడూ నవ్వుతూ పలకరిస్తూ, అందరితో ఆప్యాయంగా ఉంటూ ఎవరి గురించి ఒక్క పల్లెత్తు మాట కూడా మాట్లాడని చంద్రశేఖర్ రెడ్డి అజాత శత్రువని నివాళులర్పించారు. చంద్రశేఖర్ రెడ్డితో గల అనుబంధాన్ని అలాగే ఆయన తండ్రి కొవ్వూరి నాగిరెడ్డితో ఉన్న అనుబంధాన్ని వర్తక ప్రముఖులు అశోక్ కుమార్ జైన్ గుర్తుచేసుకున్నారు. ఎవరి గురించి చెడుగా చెప్పడం గానీ ఎవరినీ నిందించడం గానీ తెలియని వ్యక్తి చంద్రశేఖర్ రెడ్డి అని క్రొవ్వి డి సత్రాజు పేర్కొన్నారు. టికె విశ్వేశ్వర రెడ్డి, డా టి పతంజలి శాస్త్రి, క్రొవ్విడి భాస్కరరావు, నక్కా శ్రీ నగేష్, అల్లు బాబి, వి ఎస్ ఎస్ కృష్ణకుమార్, కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి తోడల్లుడు నేతాజీ నగేష్, పెద్ద కుమారుడు హరీష్ రెడ్డి, రెండవ కోడలు దివ్య, సోదరుడు శ్రీనివాస రెడ్డి తదితరులు మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని కొనియాడారు. క్రొవ్విడి సుబ్రహ్మణ్యం, పసుపులేటి కృష్ణ, గ్రంధి వెంకటేశ్వరరావు,ఎల్ వెంకటేశ్వరరావు,చంద్రశేఖర్ రెడ్డి రెండవ కుమారుడు హేమంత్ రెడ్డి, మేనమామ డా గోపాలకృష్ణారెడ్డి , తిరుమల దంపతులు,బంధు మిత్రులు,శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## ఆగస్టు 23 న అన్ని పంచాయతీల్లో విధిగా గ్రామ సభలు నిర్వహించాలి

ఎంపిడిఓ కృష్ణ మోహన్



అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 23 న అల్లవరం మండలం లోని 21 గ్రామ పంచాయతీలలో సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, ఒకటి కంటే ఎక్కువ గ్రామాలకు కార్యదర్శులుగా ఉన్న వారు అదే రోజు టైం సర్దుబాటు తో విధిగా నిర్వహించి సర్క్యులర్ లో పేర్కొన్న అంశాలైన ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ పనులు గ్రామ సభలో గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ద్వారా ఎస్టిమేట్స్ వేయించి గ్రామ సభ తీర్మానం తో మండల పరిషత్ ఆమోదం కొరకు సమర్పించాలని ఇతర ఎజెండా అంశాలు పై సంబధిత శాఖల గ్రామస్థాయి ఉద్యోగుల సహకారం తో అర్ధ వంత మైన చర్చ జరపాలని గ్రామ సభ జరుగు గ్రామ పంచాయతీ పేరు మండలం జిల్లా పేరుతో బ్యాక్ డ్రాప్ తప్పని సరిగా ప్రదర్శించాలని అందరు కార్యదర్శులను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఆదేశించారు.

# డాక్టర్ మౌనిత పై అత్యాచారం చాలా బాధాకరం

**- హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి**

**- డాక్టర్లకు రక్షణ కల్పించాలి**

**- రాజమహేంద్రరం ఐఎంఏ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:కోల్ కత్తా లో డాక్టర్ మౌమిత ఘటనపై దోషులను తక్షణం పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ.ఎం.ఏ )ఆధ్వర్యంలో వైద్యులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. శనివారం హాస్పటలో విధులు బహిష్కరించిన 200 మంది డాక్టర్లు, వైద్య సిబ్బంది రాజమహేంద్రవరం ఏ.వి.అప్పారావు రోడ్ లోని రామాలయం సెంటర్ లో రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్




అధ్యక్షులు గురుప్రసాద్,కార్యదర్శి పిడుగు విజయభాస్కర్,డాక్టర్ అనసూరి ప్రియాంక,డాక్టర్ రామరాజు, డాక్టర్ కర్రి రామారెడ్డి, డాక్టర్ హారిక ,డాక్టర్ లలితమాట్లాడుతూ తక్షణం దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యను యావత్ దేశమంతా తీవ్రంగా ఖండించాలన్నారు. ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఒక డాక్టర్ గా సమాజానికి ఎంతో విలువైన సేవలు అందించాల్సిన మౌమిత జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరం హృదయ విధాయకరమన్నారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షంచాలని, వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి.మౌమిత ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నగరంలోని అన్ని ఆసుపత్రుల వైద్యులు ,వైద్య నిపుణులు, ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ రిలే నిరాహార దీక్షలో ఫాగ్సీ రాజమండ్రి చైర్పర్సన్ అరుణ కుమారి,డాక్టర్ భాస్కర్ చౌదరి,డాక్టర్ కంటే వీరన్న చౌదరి,డాక్టర్ పెరుమాళ్లపద్మజ,డాక్టర్ బలభద్ర వెంకట్ రాజు, డాక్టర్ ఏవీ సుబ్బరావు,ఇండియన్ డెంటల్ అసోసియేషన్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఆకుల.నాగేంద్ర వరప్రసాద్



చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్ గా ఆకుల.నాగేంద్ర వరప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్ గా వీరబోయిన.సత్య కుమారి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ నాగేంద్ర వరప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## ఆర్యాపురం శ్రీ రాధాకృష్ణ మందిరంలో ఊయల ఉత్సవం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక ఆర్యాపురంశ్రీకృష్ణ చైతన్య మిషన్,ఆశ్రమం, శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహారాజ్, శ్రీల ఆచార్యదేవ శ్రీ త్రిదండి స్వామి భక్తి కమల గోవింద గోస్వామి మహారాజ్ కరకమల సంజాతులు శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహరాజ్ చేతులమీదుగా శ్రీ రాధాకృష్ణుల ఊయల ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. గౌకుల్ టి వి ఎస్ అధినేత ఎన్వీ వి సత్యనారాయణ, పివిఎస్ కృష్ణారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు. 26వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు ఊయల ఉత్సవం ఉంటుందని, . 19న బలరామ జయంతి పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు గోపూజ జరుగుతుందని ఆశ్రమం ఇన్చార్జి శ్రీపాద హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు.

# 19నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ప్రతిరోజు విశేష వాహన సేవ ..26న ఉట్టి ఉత్సవం ,తెప్పోత్సవం**

**- ఇస్కాన్ మందిర కమిటీ సభ్యులు శ్యామాంగ శ్రీనివాస్ దాస్, హేమ నిమాయదాస్ వెల్లడి**

–రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ఈనెల 19నుంచి 26వరకు ఇస్కాన్ శ్రీ శ్రీ రాధాగోపీనాథ్ దశావతార మందిర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్యామాంగ శ్రీనివాస్ దాస్, హేమ నిమాయదాస్ చెప్పారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు. ఇస్కాన్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిరోజూ సా.4 గం.లకు విశ్వశాంతి మహా యజ్ఞము, అనంతరం దేవాదిదేవుడు శ్రీకృష్ణుని లీలా కథామృతముపై ప్రవచనం, వాహన సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఊంఝుల సేవ ఉంటాయని చెప్పారు. తొలిరోజు 19వ తేదీన శ్రీ బలరామ జయంతి మహోత్సవం సందర్భంగా ఉదయం 11గంటలకు శ్రీ జగన్నాథ బలదేవ సుభద్రాదేవికి మహాకుంభాభిషేకము, అనంతరం శ్రీ బలరాముని లీలలపై ప్రవచనము, మహాహారతి తదనంతరం మహా ప్రసాద వితరణ ఉంటాయని తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవ రోజులలో స్వామి వారి దర్శనం ఉదయం 7.30 గంటల నుండి రాత్రి 9 గం. ల వరకు ఉంటుందని శ్యామాంగ శ్రీనివాస్ దాస్, హేమ నిమాయదాస్ చెప్పారు. 19న పల్లకి సేవ, 20న చంద్రప్రభ వాహన సేవ, 21న సూర్యప్రభ వాహన సేవ, 22న అశ్వవాహన సేవ, 23న గజవాహన సేవ 24న హనుమత్ వాహన సేవ, 25 న గరుడ వాహన సేవ, 26 న అనంత శేష వాహన సేవ ఉంటాయని వారు వివరించారు. 26వ తేదీ సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తెల్లవారుఝామున 4.30 గం. లకు మహామంగళ హారతి తో ప్రారంభించి,వివిధ కార్యక్రమాలుంటాయని తెలిపారు. మధ్యాహ్నం 12 గం. లకు శ్రీకృష్ణ జన్మాష్టమి పోటీలలో విజేతలకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,అలాగే ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 3గం.లకు ఉట్టి ఉత్సవము, అనంతరం వాహన సేవ, తెప్పోత్సవం,శ్రీకృష్ణ లీలామృత ప్రవచనము, రాత్రి



10.30 గం. లకు : శ్రీశ్రీ రాధాగోపీనాథులకు మహాకుంభాభిషేకము, మహాప్రసాద వితరణ ఉంటాయని వారు వివరించారు. ఇస్కాన్ సంస్థాపకాచార్యులు శ్రీల ప్రభుపాదుల వారి ఆవిర్భావ మహోత్సవము సందర్భంగా ఈనెల 27వ తేదీ ఉదయం 9.గంటలకు మహా అన్నప్రసాద వితరణ ఉంటుదని తెలిపారు.ఈ కార్యక్రమా లలో భక్తులు పాల్గొని దేవాదిదేవుడు శ్రీకృష్ణ భగవానుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# మొక్కలు మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయా ?

## భూగర్భ జలాలను మింగేస్తున్న చెట్లు
## మానవ మనుగడకు మరణ మృదంగం మోగుస్తున్న మొక్కలు
## స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా కోనోకార్పస్ మొక్కలను నిర్మూలించే కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభించాలి

విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం :-వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నట్టుగా మొక్కలు మనుషుల ఆరోగ్యాలను ప్రభావితం చేయగలుగుతాయా అన్న అంశంపై చాలా ప్రయోగాలు జరిగాయి. కొన్ని రకాల మొక్కలు మనుషుల చర్మం, శ్వాసవ్యవస్థలపై ప్రభావితం చూపుతాయన్నది కొన్నిరకాల పరిశోధనల్లో కూడా తెలిసింది.సాధారణంగా పార్థీనియం, పొద్దుతిరుగుడు,ఉమ్మెత్త, చామంతి,మందార, గులాబీ మొక్కల పుప్పొడి రేణువులు తాకడం వల్ల కొంతమందికి స్కిన్ అలర్జీ రావటం.ఒకవేళ తెలియకుండా వాటి వాసన పీల్చినా శ్వాసనాళాలు, ఊపిరితిత్తుల్లో కొన్ని రసాయనాలు విడుదలై శ్లేష్మం(మ్యూకస్) పెరిగిపోయి కఫం,దగ్గు, శ్వాసలో ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది. వైద్యపరిభాషలో దీన్ని (అలర్జిక్ బ్రాంకైటిస్ ) బ్రాంకిల్ హైపర్ రియాక్టివిటీ అని పిలుస్తారు. కొంతమందిపై కొన్ని రకాల మొక్కలు ప్రభావం చూపుతాయి.ఇదివరకే ఆస్థమా,చర్మసంబంధ అలర్జీ ఉన్నవారిపై ఇవి ఎక్కువ ప్రభావం చూపుతాయి.ఈరకం అలర్జీలకు చికిత్స ఉంది.అయితే శంఖు రూపంలో( కోన్ ఆకారం)లో పచ్చగా, అందంగా, ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి.నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ దేశాలు గుబురుగా పెరిగే ఈచెట్లను ఆదరించాయి.భారత్,పాకిస్తాన్,అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఈ మొక్కలను రహదారులు, గార్డెనింగ్,కమ్యునిటీ,అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు.ఆ తర్వాత ఆయా ప్రభుత్వాలు తమ నిర్ణయంపై వెనక్కి తగ్గి మొక్కలు నిర్మూలించే ప్రయత్నం చేస్తున్నాయి.కోనోకార్పస్ పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతోందని వృక్ష,పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈకారణంగా కోనోకార్పస్ మొక్కల పట్ల వ్యతిరేకత ప్రారంభమైందితెలంగాణతో పాటూ మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో కోనోకార్పస్‌పై విస్తృత చర్చ సాగింది. మహారాష్ట్రలో 'పుణె' నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పబ్లిక్ పార్కులలో కోనోకార్పస్ మొక్కల పెంపకాన్ని చేపట్టొద్దని స్థానిక పర్యావరణవేత్తలు ప్రభుత్వాన్ని కోరారు.అయితే తెలంగాణలో కూడా క్షేత్రస్థాయి పర్యటనల్లో, గ్రామపంచాయతీల నర్సరీల్లో పెంచుతున్న కోనోకార్పస్ మొక్కలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హరితహారంలో భాగంగా ఎక్కువగా నాటుతున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని,విదేశీ జాతికి చెందిన ఈమొక్క వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,అందుకే వీటి పెంపకాన్ని ప్రోత్సహించవద్దని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమీషనర్ ఇటీవల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది.అరబ్,మధ్యప్రాచ్య దేశాల్లో కోనోకార్పస్‌ను (దమన్)అని పిలుస్తారు. పచ్చదనంతో పాటు వాతావరణంలో వేడి నియంత్రిస్తుందని,ఎడారి వాతావరణంలో దుమ్ము, ధూళి,గాలితో పాటు వచ్చే ఇసుకను అడ్డుకుంటుందని ఆ దేశాలు కోనోకార్పస్‌ను పెద్ద సంఖ్యలో పెంచాయిఅయితే,ఇప్పుడు కువైట్, ఖతార్,యూఏఈ లాంటి దేశాలు నర్సరీల్లో దీని పెంపకం,దిగుమతులను నియంత్రించాయిసహజంగా మాంగ్రూవ్ జాతి మొక్కలు బలమైన వేర్లు కలిగి ఉంటాయి. దీంతో,అవి భూగర్భంలో చొచ్చుకుపోయి అండర్ గ్రౌండ్ గుండా వేసిన కమ్యూనికేషన్,తాగునీరు, డ్రైనేజీ పైపులైన్‌లకు నష్టం చేస్తాయి.గోడలు,ఇతర నిర్మాణాలు వీటి వేర్లతో దెబ్బతింటాయి.అదే సందర్భంలో ఈ మొక్క పండ్లు,పుష్పాలు తినేందుకు పనికిరావు. కనీసం పక్షులు గూడు కట్టుకునేందుకు కూడా ఈ చెట్టు పనికి రాదు.కేవలం అందం,ఆకర్షణ తప్ప ఇతర ఉపయోగాలు లేవు. భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తుంది.అందుకే స్వదేశీ మొక్కలైన చింత, వేప,మర్రి,పొగడ, ఆకాశమల్లె లాంటి చెట్లను నాటాలని వృక్షశాస్త్ర నిపుణులుగా ప్రభుత్వాలను కోరుతున్నాయిగతంలో పాకిస్తాన్‌లోని కరాచీ,ఇస్లామాబాద్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఈమొక్కలు పెంచడంపై స్థానిక పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి తమ ఆందోళన వ్యక్తం చేసారు.కరాచీ యూనివర్సిటీ బాటనీ విభాగం ఆధ్వర్యంలో కోనోకార్పస్‌తో పాటు ఇతర 32 జాతి మొక్కల వల్ల అక్కడి వాతావరణంలో ముఖ్యంగా గాలి నాణ్యతపై ప్రభావం పడుతోందన్న అంశంపై ఎయిరోబయాలజిస్టులు పరిశోధనలు నిర్వహించారు.కరాచీలో ఆస్థమా పేషంట్ల సంఖ్య ఎక్కువగా ఉందని, అందుకు ఈమొక్కలే కారణమని అందులో తేలింది.దేశవాళీ చెట్లనే పెంచాలని అక్కడి వృక్షశాస్త్రవేత్తలు సూచించారుభారీ ఎత్తున మొక్కలు నాటే హరితహారం లాంటి కార్యక్రమాల్లో దేశవాళీ మొక్కలనే నాటాలని బోటనిస్టులు సూచిస్తున్నారు.అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని ఈ మొక్కల ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటిని తొలగించి మన మొక్కలను నాటేలా ఒక ఉద్యమంలా కార్యక్రమం మొదలు పెట్టాలని.ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా పాల్గొన్ని సహాయ సకారాలు అందించే విధంగా కృషి చేయాలనీ ఆశిస్తూ,ఈ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించాలని కోరుకుంటూ

# అద్దంకి రాజాకి మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి సత్కారం

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా చైర్మన్ అద్దంకి రాజా ఇటీవల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అవార్డు పొందిన సందర్భంగా బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ అద్దంకి రాజాయోనా ని ఘనంగా సన్మానించి అభినందించారు.రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు,మాజీ కేంద్ర మంత్రివర్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అద్దంకి రాజా అని మంగళవారం ఘనంగా అభినందించి సన్మానించారు.జుఅనమా జీవితం "రాజా" ఆశయ సాధనకు పునరంకితం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పునరుద్ఘాటనవి.టి.ఆర్. ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి ఘనంగా వరుపుల రాజా జయంతి వేడుకలు బడి విద్యార్థులకు పస్తకాల పంపిణీ ఆస్పత్రి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీశంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ దివంగత నేత వరుపుల రాజా ఆశయ సాధనకు పునరంకితం అవుతామని రాజా సతీమణి, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కుమారుడు సాయి తర్షిత్ పునరుద్ఘాటించారు. రాజా స్థాపించి సుదీర్ఘ కాలం పాటు నిరవధిక విద్య, వైద్య, ఆరోగ్య, కళా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో రాజా చేసిన సేవలకు వేదికగా నిలిచిన, ఆయన తాత పేరు మీద స్థాపించిన వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు సామాజిక సేవలను ఏటేటా కొనసాగిస్తామని తల్లీ, కుమారులు ఇరువురూ నియోజకవర్గ ప్రజలకు మరో మారు హామీని ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సత్యప్రభ నేతృత్వంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో వరుపుల రాజా జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజా విగ్రహం, చిత్ర పటాలకు పూల మాలలను వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించు కున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. రాజా జయంతి వేడుకల సందర్భంగా సత్యప్రభ నేతృత్వంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లోనూ, సాయి తర్షిత్ నేతృత్వంలో శంఖవరం, రౌతులపూడి మండలాల్లోనూ వివిధ సేవా కార్యక్రమాలను కార్యకర్తలు చేపట్టారు. ఏలేశ్వరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రత్తిపాడులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రి రోగుల యోగ, క్షేమాలను, అందుతున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసు కున్నారు. రాజా జ్ఞాపకార్థం వారందరికీ పండ్లు, రొట్టెలు, బిస్కత్తుల పొట్లాలను ఎమ్మెల్యే సత్యప్రభ పంచారు. అలాగే శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వహణలోని ఆర్.ఆర్. ఆస్పత్రి ప్రాంగణంలోని కుష్ఠ నివారణ కేంద్రంలోని రోగులు అందరికీ పండ్లు, రొట్టెలు, బిస్కత్తుల పొట్లాలను సాయితర్షిత్ పంచారు. అలాగే శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 722 మందికి రెండేసి చొప్పున నోటు పుస్తకాలను రాజా జ్ఞాపకార్థం సాయితర్షిత్ బహూకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సభా వేదికపై నుంచి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యాన్ని ఉద్దేశించి సాయితర్షిత్ మాట్లాడుతూ... ఈ యేటి మేటి విద్యార్థి ఒకరికి వరుపుల తమ్మారావు ఫౌండేషన్ తరఫున త్వరలో ల్యాప్ టాప్ ను బహూకరిస్తామని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పురిగొల్పారు. అనంతరం వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా రాజా సజీవ కాలంలోనూ, అనంతర కాలంలోనూ చేసిన పలు ప్రజా ప్రయోజన సేవా కార్యక్రమాల గురించి పూర్వపు ఉభయగోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఆయన స్మృత్యర్థం ఫౌండేషన్ సేవలు ఇక మీదట కూడా ఏటేటా యధావిధిగా కొనసాగుతాయని వరుపుల కుటుంబ ఆత్మీయుడు, శ్రేయాభిలాషిగా సురేష్ ప్రకటించారు. దీనికి ముందు సురేష్ తన ఇంటి వద్ద ప్రత్యేకంగా వరుపుల రాజా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ శ్రేణుల సమక్షంలో రాజా చిత్ర పటాన్ని పూల మాలలతో అలంకరించి, ఘన నివాళులు అర్పించారు. కేకును కోసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పార్టీ టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు(శివ), శంఖవరం మండలం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, అన్నవరం వకీలు రాజాల చిట్టిబాబు, నియోజకవర్గం జనసేన క్రియాశీలక నేత మేకల కృష్ణ, శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.టి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మధురపూడి విమానాశ్రయంలో నల్లారికి ఘన స్వాగతం.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి బుధవారం మధురపూడి విమానాశ్రయంలో భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హైదరాబాదు నుండి రాజమహేంద్రవరంలో జరగనున్న పలు కార్యక్రమాల నిమిత్తం విమానాశ్రయానికి విచ్చేశారు. ఆయనకు రాజానగరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో పలువురు భాజపా నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి నల్లారికి పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పురందేశ్వరిచే అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర గ్రంథం ఆవిష్కరణ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రచురించిన అల్లూరి సీతారామరాజు చరిత్ర పరిశోధకులు పడాల వీరభద్రరావు రచించిన అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర పరిశోధనాత్మక గ్రంథాన్ని బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను వాస్తవ కథనాలతో తీసుకువచ్చిన అల్లూరి చరిత్ర పరిశోధకులు, రచయిత పడాల వీరభద్రరావును ఎంపీ అభినందించారు.ఈ గ్రంథంలో తన తండ్రి నందమూరి తారకరామారావు అల్లూరి చరిత్ర వ్యాప్తికి చేసిన కృషిని కూడా తెలియజేస్తూ ప్రస్తావించడం జరిగిందని చరిత్రలో ఎన్నో వెలుగు చూడని విషయాలు కూడా వ్రాయడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన కలెక్టర్ పి. ప్రశాంతి ఎంపీ పురందేశ్వరిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అల్లూరి సీతారామరాజు చరిత్ర పరిశోధకులు, రచయిత పడాల వీరభద్రరావు ఎంపీ పురందేశ్వరికి అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జ్ఞాపికను అందజేసి, గ్రంధాన్ని ఆవిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి,రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. స్థానిక పుష్కరాల రేవు దగ్గర నుంచి గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వరకూ సాగిన ఈ ర్యాలీకి రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిధులుగా హాజరై జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, అధ్యక్షులు వై శ్రీను తదితర కూటమి నాయకులతో కలిసి శాంతికి చిహ్నమైన పావురాలను ఎగురవేసి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడటం మనందరి భాధ్యతన్నారు. ప్రతి భారతీయునిలో దేశభక్తి పెంపొందించేలా "హర్ ఘర్ తిరంగా" విధిగా నిర్వర్తిందామన్నారు. దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని... మన ఇళ్ల వద్ద జాతీయ పతకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారి నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
%జుఅన

## ప్రజా చైతన్యం టీమ్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన నక్కా గణేష్

అమలాపురం రూరల్ -విశ్వం వాయిస్‌విముక్త చిరుతల కక్షి పార్టీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు తిరుమవళవన్ 62వ పుట్టినరోజు పురస్కరించుకొనిఅంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ ఆధ్వర్యంలో రక్త దాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా చైతన్యం టీమ్ అధ్యక్షులు భీమా మహేష్ పిలుపుమేరకు ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామానికి చెందిన ప్రజా చైతన్యం టీమ్ సభ్యుడు నక్కా గణేష్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం ఏరియా హాస్పిటల్ నందు శనివారం రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆపదలో ఉన్నవారికి ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో రక్తదానం చేయాలని భీమ మహేష్ పిలుపునిచ్చారు. పుట్టినరోజు సందర్భంగా చెడు వ్యసనాలకు దూరంగా ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలంటూ రక్త దానం చేసినటువంటి గణేష్ ను భీమ మహేష్ అభినందించారు.ఈ కార్యక్రమం లో బొంతు రమణ ,యడ్ల సత్య జిల్లా కార్యదర్శి మెండి డేవిడ్ అంబేద్కర్, గోసంగి వెంకటేష్, పెదపాటి ఏడుకొండలు, నక్క శ్రీనివాస రావు, విప్పర్తి రమణ శెట్టిబత్తుల తులసీ రావు,గెద్దాడ బుద్ధ రాజ్,పరమట బీమా మహేష్, జల్లి నరేష్,సాపే రమేష్, పొలామూరి సందీప్, నేల ప్రశాంత్,వరసాల సుదీప్, రేవు జగదీష్ పాల్గున్నారు

# వైద్యులపై దాడులు అరికట్టాలి



అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , ముక్కామల ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది అంబాజీపేట చౌరస్తాలో డాక్టర్లపై దాడులు అరికట్టాలని నిరసన తెలిపారు. కోల్కతాలోని ఆర్ జి కర్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ఆన్

### దోషులను కఠినంగా శిక్షించాలి

డ్యూటీ లో ఉన్న డాక్టర్ని అత్యాచారం హత్య ఘటనకు నిరసనగా ఐఎంఏ ఏ పి పి హెచ్ సి డి ఏ సంఘాల పిలుపుమేరకు అంబాజీపేట మండ లంలో ఉన్న డాక్టర్లు , నర్సులు నల్ల బ్యాడ్జీలు ధరించారు. డాక్టర్లపై దాడులు అరికట్టాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు.బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని వైద్య వృత్తిలోని ఉన్నవారికి తగిన రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. అంబాజీపేట నాలుగు రోడ్ల జంక్షన్లో మనవహారంతో వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు తెలిపారు . అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వినతిపత్రం ఇచ్చారు. అంబాజీపేటలో ప్రైవేటు డాక్టర్లు , ఆర్ఎంపీ డాక్టర్లు , పీఎంపీ డాక్టర్లు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కే ఎన్ శ్రీనివాస్ , డాక్టర్ ఏ ఇంద్రావతి , డాక్టర్ ఏ సూర్య నాగేష్ , జేవీఎస్ ఆర్ ప్రసాద్ , డాక్టర్ జి వి గీతాంజలి , సూపర్వైజర్స్ , ఎమ్మెల్ హెచ్పిఎస్ , ఎంపీహెచ్ఏ ఎం , స్టాఫ్ నర్సు , ఏఎన్ఎమ్స్ , జిఎన్ఎమ్స్ , ఆశా వర్కర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గృహ వినియోగ సిలిండర్ల వ్యాపారానికి వాడరాదు

- అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు
- విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు
- రూరల్ వినాయక ఫుడ్ ప్లాజాలో ఐదు సిలిండర్లు స్వాధీనం




రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి అన్నారు.శుక్రవారం రీజనల్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి,ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పట్టణములోని పలు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నామవరం శాటిలైట్ సిటీ మైన్ రోడ్ లో గల వినాయక ఫుడ్ ప్లాజా నందు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్నారు అన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు వినాయక ఫుడ్ ప్లాజా నందు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు గుర్తించటమైనదన్నారు. సదరు డోమెస్టిక్(గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా సి.ఎస్.డి.టి, రాజమహేంద్రవరం రూరల్ వారు సదరు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధిన పర్చుకొని వినాయక ఫుడ్ ప్లాజా యజమాని అయిన నబ్బా సోము పై యు ఎస్ 6ఎ ఆఫ్ ఈ సీ. చట్టం 1955 %డ% ఎల్పీజీ (సరఫరా %డ% పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి సుబ్బారెడ్డి, మాట్లాడుతూ డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించియున్నారు.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారి శ్రీనివాసరెడ్డి మరియు రెవెన్యూ,సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు

# వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యోదంతంపై నిరసన

**శంఖవరంలో భారీ జనప్రదర్శన, మానవహారం**
**లాంగ్ లివ్ మౌమిత, జస్టిస్ ఫర్ మౌమిత నినాదాలు**
**అకృత్య దోషుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్**





శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ
పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కేంద్రం కోల్ కత్తాలోనిఆర్.జి. కార్ వైద్య కళాశాల దవాఖానలో జూనియర్ వైద్యురాలైన విద్యార్థిని మౌమితపై ఈ నెల 8 న జరిగిన అమానుష అత్యాచారం, దాడి, హత్య నేపథ్యంలో 17 తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18 న ఉదయం 6 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలు నిలిపివేసి నిరసన తెలపాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఇచ్చిన పిలుపునకు అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఇండియా (ఏఎస్ఐ) రాష్ట్ర శాఖ సంఘీభావం తెలిపింది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా కొవ్వొత్తుల నిరసన ప్రదర్శనలు, వివిధ రూపాల్లో పలు నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, ప్రైవేటు వైద్యరంగం సిబ్బంది వివిధ నిరసన కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యాలయం, క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా శనివారం తమ ప్రతిఘటనను, నిరసనను తెలిపారు. ఆస్పత్రి ప్రధాన వైద్యులు ఆర్.వి.వి.ఎస్. సత్యనారాయణ, ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ సంయుక్త ఆధ్వర్యంలో ఆస్పత్రి ప్రాంగణం నుండి మొదలుకొని కిలో మీటరు దూరంలోని స్థానిక బస్టాండు వరకూ సామూహిక నిరసన పాదయాత్ర చేసారు. పాదయాత్ర పొడవునా, మానవహారం అనంతరం కూడా లాంగ్ లివ్ మౌమిత, జస్టిస్ ఫర్ మౌమిత, వి వాంట్ జస్టిస్, నో సేఫ్టీ, నో డ్యూటీ, మహిళలపై అత్యాచారాలు నశించాలి అంటూ పలు నినాదాలు చేసారు. వివిధ డిమాండ్లతో ప్ల కార్డులను ప్రదర్శించారు. బస్టాండు నాలుగు రోడ్ల కూడలిలో మండు టెండలో మానవహారం నిర్వహించారు. మృత వైద్యురాలి బాధిత కుటుంబానికి తమ పక్షంగా పరోక్షంగా నైతిక మద్దతు, సంఘీభావం తెలిపారు. బాధిత కుటుంబానికి త్వరిత గతిన న్యాయం జరగాలని జరగాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సామాజిక మాద్యమాల ద్వారా డిమాండ్ చేశారు. ఈ నేరంపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరగాలని, ఇటువంటి నేరస్తులకు ఉరే సరియని దేశ ప్రధాని నరేంద్రమోడీ అభిప్రాయ పడినట్టు దోషులకు మరణ శిక్ష పడాలని, దేశ వ్యాప్తంగా విధుల్లో ఉన్న వైద్య సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని, వైద్య రంగ సిబ్బందిపై దాడులు, హత్యలు, అత్యాచారాల నిర్మూలనకు ప్రత్యేక పదునైన నూతన చట్టాలను రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టాలని ఆకాంక్షిస్తూ నినదించారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యులు ఆర్.వి.వి. సత్యనారాయణ ఆస్పత్రి ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ... పీ.జి. వైద్య విద్యార్థిని మౌమితపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య అకృత్యానికి కారకులైన దోషులను ప్రజలు అందరికీ తెలిసేలా, శిక్షలపై అవగాహన కలిగేలా కఠినంగా శిక్షించాలి అన్నారు. ఇటువంటి అఘాయిత్యాలు వైద్య సిబ్బందిపై ఇకపై జరక్కుండా ప్రభుత్వాలు దృష్టి నిలపాలని కోరారు. స్థానిక బస్టాండ్ కూడలిలో మరో వైద్యులు శెట్టిబత్తుల శ్రీ రామ్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ వైద్యం చేసి ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకే వారి విధి నిర్వహణా సమయంలోనే వారి ప్రాణాలు తీసే ఘోరాలు జరిగిపోతుంటే ఎలా అని తన ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే కఠినమైన చట్టాన్ని అమలులోకి తీసుకు రావాలి ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆస్పత్రి ఎంపీహెచ్ఈఓ. మురళి, ఎస్.యూ.ఓ. యర్రబ్బాయి, హెచ్.వీ. వెంకటలక్ష్మి, ఎంపీహెచ్ఏ (మేల్) నానాజీ, ల్యాబ్ ఇన్చార్జి చిటమల రాజశేఖర్, అబ్బాయి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా వైద్యుల రక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగం కావాలి

**- ఉద్యమ కారుడు డా. కార్తీక్ సింగంపల్లి**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజిలో జరిగిన ఘోరమైన ట్రైనీ డాక్టర్ హత్య విషయంలో నిందితులకు అత్యంత కఠినమైన శిక్ష విధించాలని సామాజిక ఉద్యమ కారుడు డాక్టర్ కార్తీక్ సింగంపల్లి అన్నారు. డ్యూటీలో ఉన్న 31 ఏళ్ళ మహిళా ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య దేశ ప్రజల మనసులను కలచివేసిందన్నారు. ఈ అనాగరిక చర్యను ఖండిస్తూ బాధితురాలి కుటుంబానికి మరియు నిరసన తెలుపుతున్న వైద్య నిపుణులందరికీ మద్దత్తు తెలియచేశారు. మానవత్వానికి మచ్చ మిగిల్చిన ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చట్టాలను కఠినంగా అమలుచేయాలన్నారు. విచారణనను వేగవంతం చేసి వాస్తవాలను బయటపెట్టాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించినప్పుడే మృతురాలి కుటుంభానికి, దేశంలోని మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర సేవలు అందించే మహిళా మెడికల్ సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అభిప్రాయ పడ్డారు. మహిళలకు పనిచేసే చోట సురక్షితమైన పని వాతావరణం ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ప్రాణాలు కాపాడే పవిత్రమైన వృత్తిలో ఉన్న మహిళ వైద్యురాలి పట్ల అత్యంత పాశవికంగా ప్రవర్తించిన వారు ఎంతటి రాజకీయ అండదండలు కలిగిన వారైనా శిక్ష పడేవరకు వదిలేది లేదని హెచ్చరించారు.

## ఆకొండి ఆధ్వర్యంలో స్కాలర్షిప్..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ కామనగరువు పంచాయతీ పరిధిలో గల మెండు వారి పేట నందు ముక్తిధామ్ ప్రాంగణంలో గల ఆకొండి గోపాలకృష్ణమూర్తి గ్రంథాలయము నందు విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమము జేసిఐ అధ్యక్షుడు ఆకొండి చాణక్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకి వారి యొక్క పూర్వ కక్ష్య శాతం ఆధారంగా వారికి స్కాలర్షిప్స్ అందించడం జరిగింది. అంతేకాకుండా ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 6 గంటల వరకు గ్రంథాలయం తెరిచి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములు మరియు పత్రికలను చదివి విశ్లేషణాత్మకమైనటువంటి వ్యాసములను లేదా ఆ పుస్తకం లేదా పత్రిక చదవటం వల్ల వారికి అవగాహన కలిగినటువంటి అంశం గురించి వ్రాసినటువంటి వారి ద్వారా ప్రతి ఆదివారం వ్రాసినటువంటి వారి నుండి నెలకి ఒక మారు ఉత్తమ వ్యాసములను ఎంపిక చేసి వారికి ప్రోత్సాహక బహుమతులు అందివ్వడం జరుగుతుందని ఈ యొక్క అవకాశాన్ని యావన్మంది వినియోగించుకోవాలని ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఐ చాప్టర్ ప్రెసిడెంట్ శ్రీమతి మాకిరెడ్డి పూర్ణిమ, ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగ సుధా కొండ చేతుల మీదుగా విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందచెయ్యడం జరిగింది. మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## రామచంద్రపురంలో వైద్య సేవల నిలిపివేత




రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్:– కోల్ కతాలో ఆర్.జీ.కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9వ తేదీ రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం కోసం డిమాండ్ చేస్తూ,దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న రామచంద్రపురం డాక్టర ఆర్.జి.కర్ వైద్య కళాశాల ఆసుపత్రి విద్యార్థులు,వైద్యులపై ఆగస్టు 14వ తేదీ రాత్రి రౌడీముకల దాడులను నిరసిస్తూ జాతీయ ఐఎంఏ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ శాఖలు 17వ తేదీన 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేయాలని పిలుపునివ్వడం జరిగిందని,అందులో భాగంగా రామచంద్రపురంలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు పట్టణంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో, అత్యవసర సేవలు మినహాయించి,ఓపిడి సేవలు,అత్యవసరం కాని శస్త్ర చికిత్సలు పూర్తిస్థాయిలో నిలిపివేయడం జరుగుతుందని ఐఎంఏ రామచంద్రపురం డాక్టర్లు అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇలాంటి ఘటనలు దేశంలో మళ్ళీ జరగకుండా ఉండేలా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి,సిబిఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి,నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని,ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు,వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠిన తరం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఐఎంఏ రామచంద్రపురం డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.వెంకటరత్నం,కార్యదర్శి డాక్టర్ జి.జానకి రామ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది మరియు హాస్పిటల్ లో

## డాక్టర్ మౌనిత పై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను ఉరితీయాలి



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత ఘటనపై దోషులను తక్షణం ఉరిశిక్ష విధించాలని కోరుతూ హిందూ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. శనివారం రాజమండ్రి జాంపేట ఆజాద్ చౌక్ లోని లాబి లైన్ మసీదు అధ్యక్షులు హబీబుల్లాఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం హిందూ నాయకులు మసీదు నుంచి ఆజాద్ చౌక్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లబబిన్ లైన్ మసీదు అధ్యక్షులు హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ తక్షణం దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కోల్ కత్తాలో డాక్టర్ మౌమిత పై జరిగిన అత్యాచారం, హత్యను యావత్ దేశమంతా తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఒక డాక్టర్ గా సమాజానికి ఎంతో విలువైన సేవలు అందించాల్సిన మౌమిత జీవితం ఈ విధంగా ముగిసిపోవడం చాలా బాధాకరం హృదయ విధాయకరమన్నారు. ఈ దుర్మార్గానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షంచాలని, వెంటనే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి. మౌమిత ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఢిల్లా భయ్, రబ్బాని, అస్తార్, సల్మాన్ బాబుల్లా, సయ్యద్, అజీజ్ భాయ్, ఇమ్రాన్, సల్మాన్, కమాన్, జిలాని, భాషలు పాల్గొన్నారు.

# వైద్యులపై దాడులు అరికట్టాలి

దఅంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో , ముక్కామల ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది అంబాజీపేట చౌరస్తాలో డాక్టర్లపై దాడులు అరికట్టాలని నిరసన తెలిపారు. కోల్కతాలోని ఆర్ జి కర్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ఆన్ డ్యూటీ లో ఉన్న డాక్టర్ని అత్యాచారం హత్య ఘటనకు నిరసనగా ఐఎంఏ ఏ పి పి హెచ్ సి డి ఏ సంఘాల పిలుపుమేరకు అంబాజీపేట మండలంలో ఉన్న డాక్టర్లు , నర్సులు నల్ల బ్యాడ్జీలు ధరించారు. డాక్టర్లపై దాడులు అరికట్టాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని వైద్య వృత్తిలోని ఉన్నవారిక ి తగిన రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. అంబాజీపేట నాలుగు రోడ్ల జంక్షన్లో మనవహారంతో వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు తెలిపారు . అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వినతిపత్రం ఇచ్చారు. అంబాజీపేటలో ప్రైవేటు డాక్టర్లు , ఆర్ఎంపీ డాక్టర్లు , పీఎంపీ డాక్టర్లు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కే ఎన్ శ్రీనివాస్ , డాక్టర్ ఏ ఇంద్రావతి , డాక్టర్ ఏ సూర్య నాగేష్ , జేవీఎస్ ఆర్ ప్రసాద్ , డాక్టర్ జి వి గీతాంజలి , సూపర్వైజర్స్ , ఎమ్మెల్ హెచ్పిఎస్ , ఎంపీహెచ్ఏ ఎం , స్టాఫ్ నర్సు , ఏఎన్ఎమ్స్ , జిఎన్ఎమ్స్ , ఆశా వర్కర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తిగా మెగా రక్తదాన శిబిరం

**- శిబిరం నిర్వాహకులను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్ ,అదిరెడ్డి అప్పారావు, జక్కంపూడి గణేష్ అభినందనలు**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:సామాజిక సేవే జీవిత పరమావధిగా భావించే పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తిగా చిరంజీవి అభిమానులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక శాఖ ,సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు, స్థానిక సంహిత డిగ్రీ కళాశాలలో శనివారం డాక్టర్ వై.ఎస్.ఆర్ జక్కంపూడి రామ్మోహన్రావు ఫౌండేషన్ కు చెందిన వైయస్సార్ జక్కంపూడి రామ్మోహన్రావు బ్లడ్ సెంటర్,చిరంజీవి ఫ్యాన్స్ అభిమాన సంఘం నాయకులు ఏడిద బాబి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా పూర్తిగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న అభిమానులను అభినందించారు, రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి విలువైన ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కేకును జక్కంపూడి గణేష్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఉండమట్ల రాము మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఇతర కార్యక్రమాలు చేయడం కన్నా రక్తదానం శిబిరం నిర్వహించాలని తలంపుతో చేపట్టినట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి గణేష్ ,ఆయన సతీమణి డాక్టర్ రాజశ్రీ ,సినీ నటుడు రోషన్ సూర్య,చిరంజీవి ఫ్యాన్స్ అభిమాన సంఘం నాయకులు ఏడిద బాబి, నల్లమిల్లి వెంకన్న బాబు,బాబా, వానపల్లి ఆంజనేయులు,అంజి, జానీ ,సరదా శ్యాము విజ్జన శివ. పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానాన్ని చేసిన యువకులకు సర్టిఫికెట్లు బహుమతిగా ఇచ్చారు.

## అమలాపురంలో హాయ్ డైరెక్టర్..



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురానికి చెందిన కంచిపల్లి అంజిబాబు మొట్ట మొదటిసారి దర్శకత్వం వహించిన "ఆయ్" చిత్రానికి మంచి హిట్ టాక్ వచ్చింది. ఈ చిత్రం గీత ఆర్ట్స్ నిర్మించింది. డైరెక్టర్ అంజి బాబు మొదటి చిత్రమే గీత ఆర్ట్స్ లాంటి ప్రెస్టీజియస్ బ్యానర్ లో అవకాశం రావడం విశేషం. ఈ చిత్రంలో మేడిద రమేష్ బాబు కుమారుడు నటుడు మేడిద నాగేంద్ర ఒక ప్రతికూల పాత్ర పోషించారు.ఇది అతనికి 6వ చిత్రం. ముందు మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ లో, రణస్థలి ఇంకా కొన్ని చిత్రములలో నటించారు. ప్రస్తుతం కొత్త సినిమాలలో నటిస్తున్నారు.

## నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల పాలిటెక్నిక్ ఐటిఐకి కృషి- బత్తుల.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: నియోజకవర్గంలోని రాజానగరం మండలంలో జూనియర్, డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తున్నానని త్వరలోనే కళాశాలలు ఏర్పాటు చేస్తామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలిపారు. శనివారం కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన కమిటీని అభినందించడానికి ఆయన విచ్చేశారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ రాజానగరం మండలంలో డిగ్రీ జూనియర్ కళాశాల, కోరుకొండ మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు విద్యాశాఖ మాత్యులు లోకేష్ కు వినతి పత్రం సమర్పించానన్నారు. కోరుకొండలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు భవనాలను అన్వేషిస్తున్నామని, అదేవిధంగా ప్రభుత్వ ఐటిఐ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. చదువుకునే విద్యార్థులకు కళాశాలలు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళమన్నారు. వీటిని త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు చదువులతో పాటు ఆట,పాటలలో చక్కగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోధించాలన్నారు.

## కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చైర్మన్గా తెలగంశెట్టి.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికకు తగిన మెజార్టీ లేకపోవడంతో గతంలో వాయిదా పడిన విషయం పాఠకులకు విధితమే. శనివారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక గణపతి, ప్రధానోపాధ్యాయుడు మణికుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవమైంది. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా తెలగంశెట్టి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా మాత రాజేశ్వరి ప్రభు లను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కోడూరి అపర్ణ, జె రమేష్, ఎం నూకరత్నం, బి ఉమాభారతి, ఎన్ భూలక్ష్మి, కె అనూష, చింతపల్లి శ్రీను, గడ్డం అంజలి, ఎం బుజ్జి తదితరులు ఏకగ్రీవమయ్యారు. నూతన కమిటీని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ అభినందిస్తూ, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA



## ప్రగ్యాజైశ్వాల్ బ్లాక్ మ్యాజిక్ మత్తెక్కించేలా!

ప్రగ్యా జైశ్వాల్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పేదేముంది. చిట్టిపొట్టి దుస్తుల్లో మంటలు రేపిన సంద ర్భాలెన్నో. ఫ్యాషన్ వరల్డ్ లో తానో బ్రాండ్ అని ఎప్పుడో ప్రూవ్ అయింది. సందర్భాన్ని బట్టి చిచ్చర పిడుగులా చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో అగ్గిరాజేస్తుంది. తాజాగా అమ్మడు మరోసారి బ్లాక్ కలర్ దుస్తుల్లో సెగలు పుట్టించిన వైనం అసాధారణం. టాప్ అండ్ బాటమ్ లో బ్లాక్ అందాల్లో కవ్వింపు చర్య ఆహా అనిపించక మానదు. పాల నురుగుల సౌందర్యంపై బ్లాక్ కాంబినేషన్ లో మరింత అందంగా హైలైట్ అయింది. చెవులకు ఎంపిక చేసుకున్న యాక్సరసీస్... మరో చేతికి మెరిసిపోతున్నరింగులు సంథింగ్ స్పెషల్ గా నిలిచాయి. సెగలు పుట్టించే స్కిన్ షో తో మత్తెక్కిస్తుంది. బ్లాక్ కలర్ చైర్ పై వివిధ భంగిమల్లో కెమెరాకి ఇచ్చిన ఫోజులు ఫ్యాషన్ ప్రియుల్ని ఆకట్టుకుంటున్నాయి. కాళ్లకు హై హీల్స్ ధరించింది. వయసు 36 దాటినా 26 బ్యూటీలా మురిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రగ్యా లో బ్యూటీని ఫ్యాన్స్ అంతే ఆస్వాదిస్తున్నారు.

## లక్కీగాళ్ ఇమాన్వి



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్లో తెరకెక్కబోయే సినిమా ప్రారంభోత్సవం శనివారం ఉదయం జరిగింది. బిగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా చిత్రంగా ఈ సినిమాని నిర్మించబోతున్నారు. 1940ల కాలంలోని హిస్టారికల్ ఫిక్షనల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ఉండబోతోందని తెలుస్తోంది. హను రాఘవపూడి సినిమాలలో హీరోయిన్ పాత్రలకి మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ చిత్రంలో ఇమాన్వి అనే ఓ కొత్త అమ్మాయిని హను రాఘవపూడి హీరోయిన్ పరిచయం చేయబోతున్నట్లు అఫీషియల్గా క్లారిటీ ఇచ్చేశారు. ఆ అమ్మాయి ఫొటోస్ కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడంతో ఇంతకి ఎవరా బ్యూటీ అని సినీ ప్రియులు, డార్లింగ్ ఫ్యాన్స్ ఇంటర్నెట్ లో సెర్చ్ చేయడం మొదలు పెట్టారు. పాకిస్తాన్ కు చెందిన అమ్మాయి అయినప్పటికీ చాలా కాలంగా ఢిల్లీ లో ఉంటున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కోసం హీరోయిన్ గా సెలెక్ట్ చేశారు అనగానే ఒక్కసారిగా ఇమాన్వి పేరు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఇమాన్వి సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యుయెన్సర్ గా కూడా మంచి క్రేజ్ అందుకుంది. అలాగే యాక్టర్ గా కూడా కెరియర్ ఇప్పుడిప్పుడే స్టార్ట్ చేస్తోంది. ఆమె కొరియోగ్రాఫర్ గా వర్క్ చేస్తుందని ఇన్ స్టాగ్రామ్ ప్రొఫైల్ బట్టి తెలుస్తోంది. అలాగే ఇన్ స్టాగ్రామ్ లో ఆమె డాన్స్ వీడియోలు చాలా ఉన్నాయి. క్లాసికల్, వెస్ట్రన్ డాన్స్ లతో షార్ట్ వీడియోలు రెగ్యులర్ గా పోస్ట్ చేస్తూ ఉంటుంది. మంచి ఎక్స్ ప్రెషన్స్ తో డాన్స్ పెర్ఫార్మెన్స్ చేస్తోంది. ముఖ్యంగా క్లాసికల్ డ్యాన్సర్ గా అమ్మడికి మంచి గుర్తింపు ఉంది. 1940 బ్యాక్ డ్రాప్ కాబట్టి తప్పకుండా ఆ టైమ్ కు తగ్గట్టుగా అమ్మడు తన డ్యాన్స్ తో మెప్పించే అవకాశం ఉంది. ఆమె వీడియోలు చూస్తుంటే మంచి టాలెంటెడ్ డ్యాన్సర్ అనిపిస్తుంది.



## హీటెక్కించే అందం శ్రద్ధా దాస్

టాలీవుడ్లో శ్రద్ధాదాస్ అనే పేరు వినగానే, తెలుగు ప్రేక్షకులకు గుర్తుకు వచ్చే ప్రధాన విషయం ఆమె గ్లామర్ షో. సిద్దూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన శ్రద్ధ, ఆ సినిమా ద్వారా పెద్ద విజయాన్ని సాధించకపోయినా, తన అందం, నటనతో ప్రేక్షకుల గుండెల్లో చోటు దక్కించుకుంది. అల్లరి నరేష్ హీరోగా నటించిన ఆ సినిమాలో, ఆమె పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుంది. తరువాత వచ్చిన ఆర్య-2 సినిమాలో కూడా శ్రద్ధా నటించారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా శ్రద్ధా దాస్ కి మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఈ సినిమాతో ఆమెకు వరుస అవకాశాలు వచ్చినా, స్టార్ హీరోయిన్గా మాత్రం మారలేకపోయింది. తెలుగులో ఇటీవల నిరీక్షణ సినిమాలో నటించిన ఆమె, ప్రస్తుతం ఒక్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అటు సినిమాల్లోనూ, ఇటు వెబ్ సిరీస్ లలో కూడా శ్రద్ధా దాస్ దూసుకుపోతోంది. ఖాకీ బీహర్ ఛాప్టర్ వంటి వెబ్ సిరీస్ లో శ్రద్ధ పాత్రకు మంచి రెస్పాన్స్ లభించింది. సోషల్ మీడియాలో శ్రద్ధా దాస్కి ఉన్న క్రేజ్ వేరు. తరచూ గ్లామర్ పిక్స్తో నెటిజన్లను అలరిస్తుంటుంది. శ్రద్ధా పిక్స్ నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. ఇటీవల అమ్మడు ఎద అందాలతో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. 37 ఏళ్ళ వయసులో కూడా అమ్మడు ఇంకా పాతికేళ్ళ అమ్మాయి తరహాలోనే అందంగా ఉందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 40కు పైగా చిత్రాల్లో నటించిన శ్రద్ధా, వెబ్ సిరీస్లలో కూడా వరుస అవకాశాలు పొందుతోంది. మరి ఆమె తన కొత్త సినిమాలు, వెబ్ సిరీస్లతో ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

క్రీడా వాయిస్

## వెస్టిండీస్ లక్ష్యం 263పరుగులు

### దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ 246ఆలౌట్



**గయానా:** బౌలర్లకు స్వర్గధామమైన ప్రొవిడెన్స్ స్టేడియంలో వెస్టిండీస్ జట్టు రెండో టెస్ట్లో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ను 246పరుగులకే కుప్పకూల్చింది. తొలి ఇన్నింగ్స్లో కేవలం 160పరుగులకే పరిమితమైన దక్షిణాఫ్రికా.. శనివారం రెండో ఇన్నింగ్స్లోనూ చేతులెత్తేసింది. ఓవర్నైట్ స్కోర్ 5వికెట్ల నష్టానికి 223పరుగులతో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా మరో 23పరుగులు జతచేసి చివరి ఐదు వికెట్లను కోల్పోయింది. ఓవర్నైట్ బ్యాటర్ ముల్డర్(34), వెర్రెయన్నె(51) క్రీజ్లో నిలవలేకపోయారు. వెస్టిండీస్ పేసర్ సెలెస్కు ఆరు, మోటీ, వార్రికాన్కు రెండేసి వికెట్లు దక్కాయి. తొలి ఇన్నింగ్స్లో వెస్టిండీస్ జట్టు 144పరుగులకే ఆలౌట్ కావడంతో మరో రెండ్రోజుల ఆట మిగిలి ఉండడంతో ఆ జట్టు 263పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది. ఇరుజట్ల మధ్య జరుగుతున్న రెండు టెస్ట్ మ్యాచ్ల సిరీస్లో భాగంగా జరిగిన తొలి టెస్ట్ డ్రా అయ్యింది.

### డోపింగ్లో దొరికిన శ్రీలంక

## వికెట్ కీపర్



శ్రీలంక వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లా డోపింగ్లో దొరికిపోయాడు. శ్రీలంక ప్రిమియర్ లీగ్ (ఎస్పిఎల్) సందర్భంగా ఆటగాళ్లకు నిర్వహించిన డోపింగ్ టెస్ట్లకు డిక్వెల్లా దూరంగా ఉన్నాడు. డిక్వెల్లా డోపింగ్ నిరోధక ఉల్లంఘనలకు పాల్పడడ్డ ఆరోపణల కారణంగా శ్రీలంక క్రికెట్బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. డిక్వెల్లాపై సస్పెన్షన్ తక్షణమే అమలుకానున్నట్లు, తదుపరి నోటీసులు ఇచ్చేవరకు అతడు అన్ని ఫార్మాట్ల క్రికెట్కు దూరంగా ఉండాలని ఓ ప్రకటనలో బోర్డు ఆ ప్రకటనలో పేర్కొంది. ఎస్పిఎల్లో డిక్వెల్లా గాలే మార్వెల్స్కు కెప్టెన్గా ఉన్నాడు.



## వినేశ్ ఫోగాట్ ఘన స్వాగతం

పారిస్ నుంచి ఢిల్లీకి చేరిన మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్కు ఘన స్వాగతం లభించింది. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న వినేశ్కు అభిమానులు భారీగా తరలివచ్చారు. వినేశ్ను చాంపియన్ తరహాలో గ్రాండ్వెల్కమ్ చెప్పారు. ఎయిర్పోర్ట్ వద్ద ఆమెకు అభిమానులు, మద్దతుదారులు ఆపూర్వ స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ వ్యాన్లో ర్యాలీగా ఆమెను ఊరేగించారు. ఈ సందర్భంగా వినేశ్ ఫోగాట్ తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమైంది. ఆమెను కాంగ్రెస్ ఎంపి దీపిందర్ హుడా, రెజర్లు సాక్షిమలిక్, బజరంగ్ పునియా తదితరులు ఓదార్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కాగా 55 కేజీల విభాగంలో ఫైనల్కు ముందు 100 గ్రాములు అదనపు బరువు కారణంగా అనర్హతకు ఫోగాట్ గురైంది. 'కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్(కాస్)లో అప్పీలు చేసినా సానుకూలంగా ఫలితం దక్కలేదు. ఆమె అభ్యర్ధనను స్పోర్ట్స్ కోర్టు ఇటీవలే తిరస్కరించడంతో పతకం చేజారింది. పారిస్ ఒలింపిక్స్లో పతకం చేజారడం షాక్కు గురైన వినేశ్ ఫోగాట్ రెజ్లింగ్ కెరీర్కు వీడ్కోలు పలికింది. అయితే ఇప్పుడు వినేశ్ ఫోగట్ తన రిటైర్మెంట్ను వెనక్కి తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఎక్స్లో ఉద్వేగభరిత పోస్టు షేర్ చేసిన ఆమె.. అందులో పలు విషయాలను ప్రస్తావించింది. భవిష్యత్ ఎలా ఉంటుందో చెప్పలేను కానీ, రెజ్లింగ్ కొనసాగించే సత్తా మాత్రం తనకు ఉందని తెలిపింది. నా బృందానికి, నా తోటి భారతీయులకు, నా కుటుంబ సభ్యులకు ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను. మా లక్ష్యాన్ని మేము ఇంకా చేరుకోలేదు. ఏదో మిస్ అయినట్లు అన్పిస్తోంది. అయితే పరిస్థితులు ఇకపై మునపటిలా ఉండకపోవచ్చు. నేను 2032వరకు రెజ్లింగ్ వృత్తిని కొనసాగించాలని భావిస్తున్నాను. కానీ భవిష్యత్ నా కేరీర్ ను ఎలా నిర్ణయిస్తుందో తెలియదు. కానీ నేను నమ్మిన దాని కోసం నా పోరాటం ఆపనని వినేష్ పేర్కొంది. అలాగే తనకు అండగా నిలిచిన అథ్లెట్లు, కోచ్ ఇతర సహాయ సిబ్బందితోపాటు మద్దతు పలికిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు అంటూ ఫోగట్ ఎక్స్లో రాసుకొచ్చింది.

భారత రెజ్లింగ్ సంఘం నుంచి మద్దతే లేదు : వినేశ్ ఫోగాట్ భర్త సోమ్వీర్

భారత రెజ్లింగ్ సంఘంపై స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ భర్త సోమ్వీర్ రాఠీ తీవ్ర ఆరోపణలు చేశాడు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో అనర్హత వేటుకు గురైన వినేశ్కు డబ్ల్యూఎఫ్ఐ మద్దతుగా నిలవలేదని విమర్శించాడు. "దేశం మొత్తం వినేశ్పై అభిమానం కురిపిస్తోంది. ఆమెకు ఘనస్వాగతం లభించింది. ఇలా చూడటం చాలా ఆనందంగా ఉంది. వినేశ్ సహచర రెజ్లర్లు పెద్ద ఎత్తున అండగా నిలిచారు. మేం భారత్లోకి అడుగు పెట్టేవరకూ ఇలాంటి సంబరాలు అస్సలు ఊహించలేదు. ఏం మాట్లాడాలో కూడా తెలియడం లేదు. పతకం కాస్తలో చేజారింది. మేమంతా క్లిష్టసమయంలో ఉన్నాం. కాస్లో తీర్పు మనకు అనుకూలంగా రాలేదు. ఇలాంటప్పుడు ఫెడరేషన్ మాకు మద్దతుగా లేదు.

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా కేశినేని శివనాథ్



ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైంది. విశాఖలోని ఎసిఎ-విడిసిఎ స్టేడియంలో ఈ ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల స్క్రూట్నీ శనివారం జరిగింది. అందులో భాగంగా ఎసిఎ అధ్యక్షునిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఉపాధ్యక్షునిగా వెంకట ప్రశాంత్, కార్యదర్శిగా సానా సతీష్, సహాయ కార్యదర్శిగా విష్ణుకుమార్ రాజు, కోశాధికారిగా శ్రీనివాస్, కౌన్సిలర్గా గౌరు విష్ణుతేజ్ ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను సెప్టెంబర్ 8న అధికారికంగా ప్రకటించనున్నారు.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com